నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
బుధవారం ఆగస్టు 14, 2024 www.navatelangana.com

యూపీఎస్‌సీ ఫలితాల్లో గిరిజనుడి ప్రతిభ

ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్‌లో మైనింగ్ ఇంజనీర్‌గా ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్‌సీ) మంగళవారం ప్రకటించిన ఫలితాలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని బోజేర్వు గ్రామ శివారు జగ్గుతండాకు చెందిన అంగోతు భద్రయ్య (ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు)-అరుణ (వైద్య శాఖలో ఉద్యోగం) ఈ దంపతుల పెద్ద కుమారుడు అంగోతు సంతోష్ ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్‌లో మైనింగ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యాడు. జాతీయ స్థాయిలో 34ఖాళీలలో ఎస్టీలకు 2పోస్టులున్నాయి. వీటికి ఈ నెల 5 నుండి 9వ తేదీ వరకు మౌఖిక పరీక్షలు జరిగాయి. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్‌లో మైనింగ్ ఇంజనీర్‌గా అంగోతు సంతోష్ ఎంపికయ్యారు. సంతోష్ ప్రసుత్తం జాతీయ ఖనిజ అభివద్ధిలో మైనింగ్ ఇంజనీర్‌గా చత్తీస్‌గడ్‌లో పని చేస్తున్నాడు. ఇతని తమ్ముడు అంగోతు ఆనంద్ కూడా ఇటీవల యుపిఎస్‌సి ద్వారా లేబర్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారిగా ఎంపికావడం విశేషం. సంతోష్ వరంగల్‌లో 10వ తరగతి, ఇంటర్ హైదరాబాద్‌లో, నిట్ కర్ణాటకలో ఇంజనీర్ విద్యను అభ్యసించాడు. అనంతరం ఆదిత్య బిర్లా అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో ఉద్యోగం చేశాడు. ఈ సందర్భంగా సంతోష్‌ను కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, తండావాసులు అభినందిస్తున్నారు.



ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మీ

నవతెలంగాణ-పర్వతగిరి

రైతులు ఆయిల్ పామ్ పంట సాగుకు ముందుకు రావాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మీరాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ్, వర్ధన్నపేట ఉద్యాన వన శాఖ అధికారి తిరుపతి అన్నారు. వర్ధన్నపేట గ్రామంలో మంగళ వారం అల్లమనేని హేమ చందర్‌రావు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు పాల్గొని పంటను పరిశీలించారు. అనంతరం ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి మాట్లాడారు. రైతులు ఆయిల్ పామ్ పంట సాగుకు ముందుకు రావాలని కోరారు. పంటకు ఉన్న 90శాతం రాయితీ గురించి వివరించారు. ఉద్యాన పంటల సాగు వాటికి లభించే రాయితీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి రాకేష్, ఫీల్డ్ ఆఫీసర్స్ దేవరాజ్, రిషి, ప్రణయ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు టై, బెల్టులు, ఎలక్ట్రిక్ బెల్ బహూకరణ

నవతెలంగాణ -నర్సంపేట

మండలంలోని రాజేశ్వర్‌రావుపల్లి గ్రామంలోని మండలం పరిషత్ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు పాఠశాలకు ఎలక్ట్రిక్ బెల్‌ను ఉపాధ్యాయురాలు ఎస్. ఉమాదేవి బహూకరించారు. విద్యార్థులు చక్కగా చదువుకుంటూ అభివద్ధి చెంద డానికి అవసరమైన సదుపాయాలు కల్పించడానికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదుల వీరస్వామి, ఏపీపీసీ చైర్పర్సన్ బొజ్జ రాజక్క, పంచాయితీ సెక్రటరీ రజియా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం పసర ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద ఎలాంటి డీడీలు, ఆధారాలు లేకుండా గోదావరి నుంచి వరంగల్, హైదరాబాద్ నాగరాలకు అక్రమంంగా ఇసుక తరలిస్తున్న నాలుగు లారీలను అటవీ అధికారులు పట్టుకోగా సీపీఐ(ఎం) నాయకులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 9న పస్రా అడవిలో ఎలాంటి డీడీ ఆధారాలు లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు లారీలను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారని అన్నారు. డ్రైవర్లు, క్లీనర్లను సీపీఐ(ఎం) ఆరా తీయగా మంగపేట మండలంలోని సంబయ్యగూడెం ఇసుక క్వారీ నుంచి లోడ్ చేసుకున్నట్లుగా తెలిపినట్లు ఆరోపించారు. మంగపేట తాహసీల్దార్ ఇచ్చిన అనుమతి పత్రం కేవలం ఆ మంగపేట మండలం వరకే పరిమితి ఉండగా, అదే అనుమతిపత్రంతో పట్టణాల వరకు ఈ ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పొదిళ్ల చిట్టిబాబు, గొంది రాజేష్, కడారి నాగరాజు, సప్పిడి ఆదిరెడ్డి, ముమ్మడి ఉపేంద్ర చారి, బ్రహ్మచారి, బుర్ర శ్రీను, అంబాల మురళి, మంచోజు బ్రహ్మచారి పాల్గొన్నారు.



విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి డి.చంద్రకళ

నవతెలంగాణ-మంగపేట

విద్యార్థులకు విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యను అందించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి.చంద్రకళ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాజరైన చంద్రకళ కళాశాల పరిస రాలను, అధ్యాపకుల హాజరు రిజిస్టర్లను, తరగతి గదులను పరిశీలించారు. ఇటీవలే బదిలీ పై వచ్చిన చంద్రకళ మొదటి సారి కళాశాలకు రావడంతో కళాశాల ప్రధానాచార్యులు వీరేందర్, అధ్యాపక బందం శాలువా పుష్పగుచ్చంతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ప్రవర్తనలో నడవడికలో మార్పులు వచ్చి సన్మార్గంలో పయనించేలా చేయడమే లక్ష్యంగా విద్యా బోధన కొనసాగించాలని అధ్యాపకులకు సూచించించారు. వ్యవస్థాగతంగా ఉన్న సమస్యలను తన దష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దష్టికి, ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను, హాజరు శాతాన్ని పెంచాలని, అందుకోసం ప్రతి ఒక్కరు తమ శక్తివంచన లేకుండా పని చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆదర్శ కళాశాలలుగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వామ్యం కావాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలను సంపూర్ణంగా అందిస్తానని చంద్రకళ తెలిపారు.



రెన్యువల్ చేయాలని వినతి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న తమను త్వరగా రెన్యువల్ చేయడంతో పాటు కాంట్రాక్టు, రెగ్యులర్ అధ్యాపకుల ట్రాన్స్ఫర్ వల్ల డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులను మరొకచోట అడ్జస్ట్మెంట్ చేయాలని కోరుతూ అతిధి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంతెన చిరంజీవి చంద్రకళకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతిథి అధ్యాపకుల అవసరాన్ని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారుల దష్టికి తీసుకువెళ్లామని, త్వరలోనే అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కార మవుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె రజిత, జే జ్యోతిర్మయి, వై రేణుకాదేవి, ఎం సంతోష్ కుమార్, ఎం లక్ష్మణ, పి అనిల్ కుమార్, జె రవీంద్ర నాయక్, శ్రీనివాస్, వందన, వైష్ణవి, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ మౌమిత మతికి డాక్టర్లు సంతాపం

నవతెలంగాణ-వరంగల్

డాక్టర్ మౌమిత మతికి కారణమైన దుండగులపై చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. నెక్కొండ డాక్టర్ కేశవాపూర్, మెదపల్లి, దుగ్గొండి, బానోజీపేట్, అలంకానిపేట్, ఖానాపూర్, చెన్నారావుపేట, గీసుగొండ, దేశాయిపేట, కాశీబుగ్గ, కీర్తినగర్ వైద్య అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ కలకత్తాలో డాక్టర్ మౌమిత మరణం అత్యంత బాధాకరమన్నారు. ఇట్లాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలకు సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో

రూ.10,000 ఫర్నీచర్ వితరణ

నవతెలంగాణ-వెంకటాపురం

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడ్డ జూనియర్ కళాశాల అభివద్ధికి తమవంతు సాయంగా మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కళాశాల అకడమిక్ ఇన్‌చార్జి డాక్టర్ అమ్మిన శ్రీనివాసరావుకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి చేతుల మీదుగా మండల నాయకులు రూ.10,000 విలువ చేసే సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యార్థులకు సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఫర్నీచర్ ఇచ్చినందుకు అభినందించారు. ముందు ముందు కళాశాల అభివద్ధికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గ్యానం వాసు, మండల కార్యదర్శి కుమ్మరి. శ్రీను, మండల నాయకులు కట్ల నర్సింహ చారి,వీరవేణి, మాణిక్యం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



గ్రేటర్ వరంగల్‌లో ఎఫ్‌టిఎల్ నిర్ధారణకు డిజిటల్ సర్వే

వరంగల్, హన్మకొండ, ఖిలా వరంగల్ మండలాల్లో మూడు నెలల్లో పూర్తి

డ్రోన్‌లతో నిర్వహించనున్న సర్వే

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ నగరంలో వరంగల్, హన్మకొండ, ఖిలా వరంగల్ మండలాల్లోని 82 చెరువులకు త్వరలోనే ఎఫ్‌టిఎల్ హద్దులను నిర్ధారించి ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమైంది. 'లైడర్' సర్వేతో డ్రోన్‌లను ప్రయోగించి ఈ సర్వేను నిర్వ హిస్తారు. గతంలో చెరువులకు ఎఫ్‌టిఎల్‌గా సరి హద్దుల్లో భాగంగా నాటిన రాళ్లను తొల గించడంతో తీవ్ర సమస్యలు ఎదురైన విషయం విదితమే. 2010లో హైకోర్టులో చెరువుల పరి రక్షణకు పదవీ విరమణ చేసి ప్రొఫెసర్ పాండు రంగారావు కేసు వేశారు. ఇందులో భాగంగానే నగరంలో ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మా ణాలు చేసిన యాజమానులకు గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కమి షనర్ నోటీసులు అందచేశారు. తొలుత కాంపౌండ్ వాల్స్, షెడ్డులను తొలగించారు. మూడు నెలల్లో ఈ సర్వేను పూర్తి



చేయనున్నారు. రూ.28 లక్షల మేరకు వెచ్చించి ఈ సర్వేను పూర్తి చేసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, 'కుడా', రెవెన్యూ అధికారులకు ఈ మ్యాప్‌లను అంద చేయనున్నారు. 45 రోజులపాటు ఈ సర్వే జరుగనుంది. పూర్తిస్థాయిలో ఈ సర్వేను మ్యాప్‌లను పూర్తి చేయడానికి మూడు నెలలు పట్టే అవకాశ ముంది. వరంగల్, హన్మకొండ, ఖిలా వరంగల్ మండలాల్లోని 81 చెరువులతోపాటు కాజీపేట మండలంలోని బంధం చెరువును కలుపుకొని 82 చెరువులకు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లను నీటిపారుదల శాఖాధి, కారులు నిర్ధారించి నివేదికతో పాటు, మ్యాప్‌లను రూపొందించనున్నారు.

నోటీసులు ఆపై కూల్చివేతలు..

గ్రేటర్ వరంగల్ నగరంలో హైకోర్టు ఆదేశాలతో 1094 ఆక్రమణలను వెంటనే తొలగించి ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆగస్టు 8న నివేదికను సమర్పించడానికి బల్దియా అధికారులు సిద్ధమయ్యారు. ఆ క్రమంలోనే ఎఫ్‌టిఎల్ పరిధిలోని కాంపౌండ్‌వాల్స్, షెడ్డులను కూల్చివేశారు. వరంగల్ నగరంలోని భద్రకాళి చెరువు, చిన్నవడ్డేపల్లి చెరువు, కోట చెరువు, కాజీపేటలోని బంధం చెరువు పరివాహక ప్రాంతాల్లోని ఆక్రమణదారులకు, అనుమతి లేకుండి ఇండ్లను నిర్మించిన వారికి మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం విదితమే. ఈ క్రమంలో ఈ చెరువుల పరిసర ప్రాంతాల్లోని ఎఫ్‌టిఎల్ పరిధిలోని నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చారు. వరంగల్ భద్రకాళి చెరువు పరిధిలో 249, చిన్నవడ్డెపల్లి చెరువు పరిధిలో 329, కోట చెరువు పరిధిలో 150, కాజీపేట బంధంపల్లి చెరువు పరిధిలో 366 నిర్మాణాలకు సంబంధించి యజమానులకు నోటీసులను అందచేశారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎఫ్‌టిఎల్ పరిధిలోని ఆక్రమణలను కూల్చివేయడం ప్రారంభించారు. త్వరలో ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మించిన పక్కా గృహాలను సైతం కూల్చివేస్తారన్న చర్చ జరుగుతుంది. దీంతో నగరవాసుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

మొక్కజొన్న చేను ధ్వంసం చేసిన ఫారెస్టు అధికారులు

లబోదిబో అంటున్న ఆదివాసీ మహిళా రైతులు

న్యాయం చేయాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఏజెన్సీ గ్రామమైన లింగాల గ్రామపంచాయతీ పరిధిలో పెనక సాంబలక్ష్మి, పెనుక వెంకటమ్మ అనే ఆదివాసి మహిళా రైతుల 5ఎకరాల మొక్కజొన్న చేనును సోమవారం రాత్రికి రాత్రి లింగాల రేంజి ఫారెస్ట్ అధికారులు ట్రాక్టర్లతో దున్ని నాశనం చేశారని మహిళా రైతులు రోధిస్తున్నారు. దుక్కి దున్ని వేలల్లో ఖర్చు పెట్టి జొన్న విత్తనాలు కొనుక్కొచ్చి నాటి మొక్కలు ఏపుగా పెరిగే



సమయానికే రాత్రికి రాత్రే జొన్న చేను దున్ని నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్టు అధికారులు రైతులను వ్యవసాయ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని లింగాల స్థానిక మాజీ సర్పంచ్ ఊకే మౌనిక అన్నారు. మంత్రి సీతక్కకు ఫిర్యాదు చేసే లోపల జొన్న చేనుముని నష్టపరిచారని ఆవేదన చెందారు. అధికారులు స్పందించి నష్టపరిచిన మహిళా రైతులకు నష్టపరిహారం చెల్లించి అన్ని రకాల ఆదుకోవాలని ఆదివాసి గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చిర్ర శ్రీనివాస్‌ను 'నవతెలంగాణ' వివరణ కోరగా అది ఫారెస్ట్ సంబంధించిన ఎస్టీ ల్యాండ్, 2022-23లోనే ట్రెంచ్ తీశామని, దాన్ని రైతులు ధ్వంసం చేసి అటవీ శాఖను నష్టపరిచారని అని తెలిపారు. ఫారెస్ట్ వారు తీసిన ట్రెంచ్‌ను పూడిపేసి, అక్రమంగా విత్తనాలు నాటారని, వారికి ఎలాంటి హక్కు పత్రాలు గాని, పట్టాలు కానీ లేవని పేర్కొన్నారు. అడవిని నాశనం చేస్తే ఎంతటి వారినైనా చట్టరీత్యా శిక్షణ అవుతారని హెచ్చరించారు.

గంజాయి రహిత రాష్ట్రంగా తెలంగాణ

రాష్ట్రవ్యాప్తంగా గుడుంబాపై ఉక్కుపాదం

75 వేల కేసులు నమోదు

ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హన్మకొండ కలెక్టరేట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదు జిల్లాల అధికారులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నట్లు చెప్పారు. ఇందులో మూడు జిల్లాలు వరంగల్ రూరల్, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో గుడుంబా ఉత్పత్తి, అమ్మకాలు అధికంగా వున్నట్లు గుర్తించామన్నారు. ఆగస్టు 31వ తేదీలోపు గుడుంబాను నివారించడానికి ప్రత్యేక కార్యచరణను



అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ప్రారంభమైన దాడులు కొనసాగుతాయన్నారు. గుడుంబా, గంజాయి నివారణలో వరంగల్‌లో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. 2016-17 వరకు గుడుంబా పూర్తిస్థాయి నియంత్రణలో వుందని, అనంతరం గుడుంబా విక్రయాలు పెరిగాయని స్పష్టం చేశారు. 2016-17 తరువాత రాష్ట్రంలో 75 వేల కేసులను నమోదు చేశామన్నారు. గతంలో గుడుంబా విక్రేతలకు పునరావాస కార్యక్రమాలను అమలు చేశామని, తాజాగా ఇప్పుడు అలాంటి కార్యక్రమాలు నిర్వహించే అవకాశం లేదని ఒక ప్రశ్నకు వివరణనిచ్చారు.

అందరం బాధ్యత వహించాలి : సీపీ

సమాజంలో గంజాయి నివారణకు పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖలు మాత్రమే కాకుండా అందరం బాధ్యత వహించాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. విద్యార్థులు ఈ విష యంలో బాధి తులని, తల్లిదండ్రులు సైతం తమ పిల్లల వ్యవహారశైలిపై నిఘా విధించాలన్నారు. హన్మకొండలో వున్న ప్రైవేటు హాస్టల్స్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహి స్తామని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. సోషల్ మీడియాలో గంజాయి సేవించి పెడుతున్న పోస్టింగ్‌ల పై ఎవరు మా దృష్టికి తీసుకువచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 10 పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాల్లో స్వయంగా నేనే పాల్గొన్నానన్నారు. ప్రొఫెషనల్ కాలేజీల్లో ఆంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేసి ఎస్‌హెచ్‌ఓలతో పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 9వ తేదీన రాత్రి వేళలో హన్మకొండలోని ప్రైవేటు హాస్టల్స్‌ను తనిఖీ చేశామన్నారు. గంజాయిని నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నగరంలో తాజాగా ఒక నార్కోటిక్ పోలీసు స్టేషన్‌ను ఒక డిఎస్పీ అధికారి పర్యవేక్షణలో ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నామన్నారు.

యుద్ధ ప్రాతికన వైద్య కళాశాల పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-నర్సంపేట

యుద్ధ ప్రాతికన వైద్య కళాశాల, ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంళవారం పట్టణంలోని పాకాల రోడ్డులోని వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రి నిర్మాణ పనులను సందర్శించారు. వైద్య కళాశాలలో తరగతి గదులను, హాస్టల్ గదులను, ఆసుపత్రిల పలు విభాగాలకు కేటాయించిన గదులను పరిశీలించారు. విధుల్లో చేరిన ప్రొఫెసర్, అసోసియేషన్



ప్రొఫెసర్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు, బోధన వైద్యులు, ఇతర విభాగాలకు చెందిన వైద్యులతో ముచ్చడించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.మోహన్‌దాస్, సూపరిండెంటెండ్ డాక్టర్ కిషన్‌ను ఆసుపత్రి, కళాశాలకు సంబంధించి మౌలిక సౌకర్యాలు, ఇతర వైద్య యాంత్రీకరణ పరికరాలు ఏర్పాటుపై అడిగితెల్సుకున్నారు. త్వరలో ప్రారంభం కానున్న ఆసుపత్రి, కళాశాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి గడువులోపు అప్ప గించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. దాదాపు పనులన్నీ సంతృప్తికరంగా ఉన్నాయని, ఆసుపత్రిని త్వరలో ప్రారంభించడానికి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట వైద్య విద్యా పరిషత్ జిల్లా అధికారి డాక్టర్ పీ.గోపాల్, తహసిల్దార్ రాజేష్, తదితర శాఖల అధికారులు ఉన్నారు.

కొరసాగుతున్న మొరం దందా పరంపర

- గురిగింజ మాటలు చెబుతున్న అధికార పార్టీ నాయకులు

- పరిమిషన్ లేకుండానే మొరం తీస్తున్నారు : అధికారులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అడ్డు లేదు అదుపు లేదు.. రాబందుల అందిన కాడికి ఎత్తుకెళ్లడమే అన్నట్లుగా ఉంది కొందరి అధికార పార్టీ నాయకుల తీరు. వివరాల్లోకి వెళితే రాయపర్తి-వర్ధన్నపేట మండలాల మధ్య శివారులో ఉన్న ఎస్సారెస్పీ కాలువ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గత నాలుగు రోజులుగా హిటాచి, టిప్పర్లతో మొరం దందా విచ్చలవిడిగా కొనసాగుతుంది. సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన అధికారపార్టీ నాయకులు అనది కారికంగా మట్టిని తరలిస్తూనే గురిగింజ మాటలు చెబుతున్నారు అని ప్రశ్నించే సామాజిక కార్యకర్తలు



దుయ్యబడుతున్నారు. చేసేదే తప్పు అందులో మేకపోతు గాంభీర్యం వ్యక్తం చేయడం హాస్యాస్పదంగా ఉందని ప్రతిపక్ష నేతలు అంటు న్నారు. ఇప్పటికైనా చేసే తప్పును మానుకోవాలి కానీ సమర్థించుకునే వ్యవహారం చేయరాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

ఎస్సారెస్పీ అధికారులు...

ఎస్సారెస్పీ అధికారులు కొందరు వారి మనోవేదనను ఈ విధంగా వెళ్లబుచ్చుకున్నారు. వాస్తవానికి ఎస్సారెస్పీ శాఖ నుండి మొరం తీయడానికి ఎలాంటి అనుమతులు లేవు.. కానీ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఎమర్జెన్సీ ఉంది మొరం కావాలని ఫోన్ చేసి చెప్పినట్లు తెలిపారు. శనివారం ఆదివారం సెలవు దినాలు కనుక సోమవారం పర్మిషన్ తీసుకుంటా అని చెప్పినట్లు వివరించారు. కాంట్రాక్టర్ కష్ణా రెడ్డి కూడా మొరం కావాలని అడగగా పర్మిషన్ తీసుకుంటేనే మొరం తీయనిస్తామని చెప్పగా ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి ఫోన్ చేయించాడని అధికారి పూస గుచ్చి నట్టుగా ఫోన్‌లో వివరించాడు. వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ తండ్రి ఎస్సారెస్పీ కాలువ ఏరియా మొత్తం నాదే మాకు ఎలాంటి పర్మిషన్ అవసరం లేదు నా ఇష్టం వచ్చినట్లు మొరం తీసుకుంటా అని తాటాకు చప్పుల మాటలతో ప్రశ్నించే వారిని బెదిరించడం జరుగుతుంది. మంగళవారం సాయంత్రం కూడా వారికి ఎలాంటి పరిమిషన్ లేకపోవడం కొసమెరుపు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

స్వతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు.మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ పి శ్రీజ, ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తాగేడు మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని , స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయం ఇన్చార్జి ఏవో రాజ్ కుమార్, ములుగు తాహసిల్దార్ విజయభాస్కర్ విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, విద్యాశాఖ అధికారి పానీ, డి డబ్ల్యూ ఓ స్వర్ణలత లేనిన,తదితరులు పాల్గొన్నారు.



వలస ఆదివాసులకు కులం సర్టిఫికెట్ ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్

నవతెలంగాణ-ములుగు

వలస ఆదివాసులకు కులం సర్టిఫికెట్ ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్ అన్నారు. జిల్లాలో గత 15ఏళ్లుగా నివసిస్తూ ఉన్న వలస ఆది వాసీలకు కులం సర్టిఫికెట్ ఇవ్వాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్ మాట్లాడుతూ వలస ఆదివాసీలు ఉన్నత చదువుల కోసం వారికి కులం సర్టిఫికెట్స్ ఇవ్వాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఆదివాసిగూడెం, జనగాలంచ గ్రామానికి తాగునీరు, కరెంటు సౌకర్యం ఇప్పించాలని కలెక్టర్‌ను కోరగా వెంటనే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క ఈ విషయంపై దష్టి సారించి ఆదివాసులకు కులం సర్టిఫికెట్ ఇచ్చేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, ఉంగయ, అడమయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పాముకాటుకు గురైన విద్యార్థికి సీతక్క పరామర్శ

మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు ఆదేశం

నవతెలంగాణ-ములుగు

మండలంలోని బండారుపల్లి తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న వేల్పుల కార్తీక్ పాముకాటుకు గురై హైదారాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తుండగా విద్యార్థిని మంగళవారం మంత్రి సీతక్క పరామర్శించి కార్తీక్ ఆరోగ్య పరిస్థితులు డాక్టర్ల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్లు కార్తీక్ కు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. త్వరలోనే కార్తీక్ కోలుకుంటారని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



విద్యుత్ షాక్‌కు గురైన విద్యార్థికి

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ పరామర్శ

వార్డెన్,హెచ్ఎం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

నవతెలంగాణ-ములుగు

వార్డెన్,హెచ్ఎం నిర్లక్షం వల్లనే కరెంట్ షాక్ కొట్టిందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్‌లో విద్యుత్ షాక్ కు గురైన విద్యార్థిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ బయ్యక్కపేటకు చెందిన నీరటి ముకేష్ గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. అయితే వార్డెన్,హెచ్ఎం నిర్లక్ష్యంగా ఉండటం వలన కరెంట్ షాట్ కొట్టిందన్నారు.ఈ ప్రమాదంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి వార్డెన్, హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్, కాల్వపల్లి, బీరెల్లి, ఊరట్టం, బంధాల గ్రామాలకు చెందిన ఆరుగురికి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగల మల్లయ్య ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు, మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రోగులకు వైద్యానికి సరిపోయేంత నిధులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించే వారని, ఇప్పుడు అలాంటిది లేకుండా ఏదో మొక్కుబడిగా ఇస్తున్నారని అన్నారు. రైతు రుణమాఫీ విషయంలో కట్ ఆఫ్ డేట్ పెట్టడం వల్ల ములుగు జిల్లాలోని ఏజెన్సీలో రైతులు రుణమాఫీ కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రమణయ్య, మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు, సీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, శేషగిరి, ఊరట్టం గ్రామం కమిటీ అధ్యక్షులు గజ్జల మహేష్, సిద్ధ బోయిన శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మద్యం మత్తులో పోలీసు కుటింబీకులమంటూ హల్ చల్

పబ్లిక్ ప్లేస్‌లో మూత్ర విసర్జన చేయొద్దన్నందుకు క్యాబ్ డ్రైవర్‌పై దాడి

కాజీపేట పోలీస్‌స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మద్యం మత్తులో ఉన్న యువకులు కాజీపేట చౌరస్తా సమీపంలో పబ్లిక్ ప్లేస్లో మూత్ర విసర్జన చేస్తుండగా దుర్వాసన వస్తుందని క్యాబ్ డ్రైవర్ చెప్పినందుకు వీరాంగం సష్టించిన యువకులు క్యాబ్ డ్రైవర్‌ను చితుకబాదిన ఘటన మంగళవారం తెల్లవారు జామున జరిగింది. బాధితుడు పిండి రాజు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. క్యాబ్ డ్రైవర్ పిండి రాజు హైదరాబాద్‌కు వెళ్లేందుకు కాజీపేట అడ్డాలో కారును నిలిపి ఉంచాడు. ఉదయం నాలుగు గంటల సమయంలో హన్మకొండ నుండి కాజీపేటకు బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పబ్లిక్ ప్లేస్లో మూత్ర విసర్జన చేస్తుండగా డ్రైవర్ రాజు డ్రైవర్లందరు అక్కడే కూర్చుంటారని, వాసన వస్తుందని ఆ ఇద్దరి యువకులకు సూచించారు. దీంతో కారు డ్రైవర్ రాజుకు, ఆ ఇద్దరు యువకుల మధ్య వాగ్వివాదం పెరిగింది. దీంతో ఇద్దరు యువకులు తమ స్నేహితులకు సమాచారం ఇవ్వడంతో మద్యం మత్తులో ఉన్న మరికొంత మంది యువకులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఏడుగురు యువకులు, మరో యువతి మొత్తం ఎనిమిది మంది కలిసి క్యాబ్ డ్రైవర్ రాజును, విక్షణారహితంగా కొట్టడం, అక్కడ ఉన్న కార్ల అద్దాలు పగులగొట్టారు. తాము పోలీసుల కొడుకులమంటూ వీరంగం సృష్టించినట్టు బాధితుడు పేర్కొన్నారు. అక్కడే ఉన్న స్థానికులు 100కు కాల్ చేయడంతో పోలీసులు వచ్చి యువకులను పోలీసుస్టేషన్‌కు తరలించారు. మత్తులో ఉన్న యువకులు పోలీస్ స్టేషన్లో డ్యూటీలో ఉన్న పోలీసులతో వాగ్వివాదం చేశారు, తీవ్రగాయాల పాలైన క్యాబ్ డ్రైవర్ రాజును స్థానికులు 108వాహనంలో చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. బాధితుడు రాజు ఫిర్యాదు మేరకు మొత్తం ఎనిమిది మందిపై కాజీపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శివకృష్ణ తెలిపారు.

విధి నిర్వహణలో మానవత్వం చాటిన ఆర్టీసీ డ్రైవర్

ఘనంగా సన్మానించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విధి నిర్వహణలో మానవత్వం చాటి ప్రయాణికుడి ప్రాణం కాపాడారు వరంగల్-2 డిపోలో డ్రైవర్ విధులు నిర్వహిస్తున్న బి.వెంకన్న. ఆయన డ్యూటీలో భాగంగా సూపర్ లగ్జరీ బస్సులో ఉప్పల్ రింగ్ రోడ్ నుండి వరంగల్ వచ్చే క్రమంలో బస్సులో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికుడికి ఫిట్స్ రావడంతో పాటు నోటి నుండి నురగ కారడం గమనించిన డ్రైవర్ చలించిపోయి తను ప్రయాణిస్తున్న మార్గంలో



వైద్యశాలలు లేవన్న విషయాన్ని గ్రహించి బస్సును బీబీనగర్ వద్ద గల ప్రైవేట్ ఆసుపత్రిలోని ఓపి విభాగంలోనికి తీసుకొని వెళ్లి అనారోగ్యం పాలైన వ్యక్తిని ఆస్పత్రిలో చేర్పించి తిరిగి విధి నిర్వహణలో నిమగ్నుడై వరంగల్‌కు ప్రయాణం అయ్యారు. ఈ విషయం గురించి బస్సులో ఓ ప్రయాణికుడి ద్వారా తెలుసుకున్న ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ హైదరాబాద్ బస్సు భవన్‌కు డ్రైవర్ వెంకన్నను పిలిపించి అధికారులందరి సమక్షంలో ఘనంగా సన్మానించారు. అతని సమయస్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. విజయ భాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్, కె.భానుకిరణ్ , డిప్యూటీ రీజినల్ మేనేజర్, జి.మాధవరావు , వరంగల్-2 డిపో మేనేజర్ వి.జ్యోత్స్న ఇతర అధికారులు డ్రైవర్ బి. వెంకన్న అభినందించారు.

విద్యార్థులు సమాజ అభ్యున్నతి కోసం పాటుడాలి

ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు

కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే వుందని, రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉద్యమాలు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వ హించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా శ్రీని



వాస్ రావు మాట్లాడుతూ విద్యార్థులు రాజకీయాల్లోకి వచ్చి, సమాజ అభ్యున్నతి కోసం తోడ్పడాలని కోరారు. ధన ప్రవాహంలో కొట్టు మిట్టాడుతున్న రాజకీయాలను, ప్రక్షాళన చేయాల్సిన అవసరం వుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఏఐఎస్ఎఫ్ పోరాడిందని, స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం అనేక ఉద్య మాలు నిర్వహించిందని తెలిపారు. ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉట్కూరి ప్రణీత్‌గౌడ్, భాషబోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా కౌన్సిల్ సభ్యులు వినయ్, అజహరోద్దీన్, కరీష్మా, కుషల్, పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

చదువుతో పాటు అన్ని రంగాలలో ముందు ఉండాలి

మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజు యాదవ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని మాస్టర్‌జీ విద్యాసంస్థల చైర్మన్ సుందర్రాజుయాదవ్ అన్నారు. మంగళవారంహనుమకొండ కిషన్‌పురలో గల మాస్టర్‌జీ హై స్కూల్లో విద్యార్థినేతల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుందర్ రాజుయాదవ్ పాల్గొని విద్యార్థులు



చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని తమ చుట్టూ జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకొని క్రీడలతో పాటు సంగీతం, సాహిత్య రంగాలలో రాణించి తల్లిదండ్రులకు, విద్యాసంస్థలకు పేరుతీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆశాజ్యోతి, ప్రిన్సిపాల్ రజిత, వైస్ ప్రిన్సిపాల్ రాధిక, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చత్రపాల్ సింగ్, అకాడమిక్ కోఆర్డినేటర్ సరళ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

జిల్లా సైక్రియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా సైక్రియాట్రిస్ట్ డాక్టర్ కె ప్రహసిత్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రహసిత్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కావద్దని, మానసిక ఒత్తిడిని అధిగమించడానికి మత్తు పదార్థాలకు బానిస అవుతారని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస అయితే జరగబోయే పరిణామాలను విద్యార్థుల కండ్లకు కట్టినట్లుగా తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్, పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయి కష్ణ, హెచ్ ఈ ఓ వెంకటేశ్వర వర్మ, అధ్యాపకులు సుహాసిని పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

హనుమకొండ సీఐ సతీష్‌కుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్‌లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో 'మత్తు పదార్థాలు వద్దు, ఆరోగ్యమే ముద్దు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన హనుమకొండ సీఐ వై.సతీష్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి సమాజంలో యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడడం వలన జీవితాలు కోల్పోతున్నారని, అనేక రకాల వ్యసనాలతో యువతను నిర్వీర్యం చేస్తున్నారని, చెడు వ్యసనాలకు దూరంగా వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, పాటల గోపి, ఉపాధ్యాయులు నరేందర్, వెంకటేశం , వీరభద్రం, నరేందర్ వీర ప్రతాప్ రాజేంద్రన్ నరేందర్ రోజారాణి శ్రీలత అనిత మాధవి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరంగల్ మహానగరం 'నాగపూర్'లా ఎదగాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ మహానగరం రాష్ట్రంలో అతిపెద్ద నగరంగా ఎదగడానికి హనుమకొండ, వరంగల్ రెండు జిల్లాలను ఒకే జిల్లాగా మార్చి అభివృద్ధి చేయాలని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం కాజీపేట బాలవికాస కేంద్రంలో జరిగిన పౌర సమాజం సభలో వక్తలు ప్రసంగించారు. సభకు డాక్టర్ పింగళి సంపత్ రెడ్డి అధ్యక్షత వహించగా మాజీ మేయర్ రాజేశ్వరరావు, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రొఫెసర్ విజయబాబు, ప్రొఫెసర్ విజయలక్ష్మి, ముత్తిరెడ్డి అమరేందర్‌రెడ్డి, ఎండీ గుల్షన్, జనార్ధన్, సోమరామూర్తి ప్రసంగించారు. రాష్ట్రంలో సగం తెలంగాణకు విద్య వైద్యం పారిశ్రామిక వ్యాపార సంస్కృతిక కేంద్రంగా అభివద్ధి చేయాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ 1200 సంవత్సరాలు చరిత్ర గల ఈ చారిత్రక నగరాన్ని రెండు ముక్కలు చేసి రెండు జిల్లాలుగా ప్రకటించి అభివద్ధిని అడ్డుకోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో ఇతర జిల్లాలకు సంబంధం లేకుండా కాజీపేట హనుమకొండ వరంగల్ ట్రైసిటీని ఒకే జిల్లాగా మార్చడం ద్వారా వరంగల్ నగరం హైదరాబాదు నగరానికి ఒక కౌంటర్ మ్యాగ్నెట్ గా ఎగుతుందని రాజకీయాలకి అతీతంగా అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో రెండు జిల్లాలను ఒకే జిల్లాగా మార్చి సమగ్ర అభివద్ధికి తోడ్పడాలని సభ్య సమాజాన్ని రాజకీయ సమాజాన్ని బుద్ధి జీవులను కోరారు. నగరాన్ని రెండు జిల్లాలను చేయడం వల్ల



అనేక పరిపాలనా సంబంధమైన సమస్యలు ఉత్పన్నమవుతుందని, వరంగల్ ప్రపంచ స్థాయిలో తెలిసిన నగరమని కాజీపేట హనుమకొండ ప్రజలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరంగల్ ఆనవాలుగా మాత్రమే చలామణి ఉందని గుర్తు చేశారు. భద్రకాళి వరంగల్ జైలు ఆర్ఇసి కెఎంసి కాకతీయ యూనివర్సిటీ వరంగల్ నగరానికి గుర్తింపు తెచ్చాయని అలాంటి నగరాన్ని రెండు ముక్కలుగా చేయడం ప్రజలకు ఇష్టం లేదని కేవలం రాజకీయ, రియల్ ఎస్టేట్ లక్ష్యాలు మాత్రమే నెరవేరుతాయి అని అభిప్రాయపడ్డారు. ప్రొఫెసర్ విజయబాబు మాట్లాడుతూ తెలంగాణ గత పాలకులు మాత్రమే వరంగల్ నగరాన్ని ముక్కలు చెక్కలు చేశారని ఆవేదనకు తెలిపారు. పుల్లూరు సుధాకర్, ఫోరం ఫర్ బెటర్ వరంగల్, ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి ,ఎండి గుల్షన్ దారా జనార్ధన్ , సోమరామూర్తి ప్రసంగించారు. వరంగల్ నగరం రాష్ట్రంలోనే కాకుండా దేశంలో అత్యంత ప్రాచీనమైన సంస్కృతికి శిల్ప కళకు పండితులకు మేధావులకు నిలయమని తెలంగాణ రాష్ట్రంలో మరింత ఎదగవలసిన నగరం అని వక్తలు అభిప్రాయ పడ్డారు. మహారాష్ట్రలో నాగపూర్ లాగా కర్ణాటకలో మైసూరు, కేరళలో కొచ్చిన్, ఉత్తరప్రదేశ్ లో వారణాసి, గుజరాత్ లో సూరత్, ఆంధ్రప్రదేశ్లో వైజాగ్, తమిళనాడులో కోయంబత్తూరు, పట్టణాల లాగా విద్య వైద్యం పరిశ్రమలు వ్యాపార తయారీ పరిశ్రమల అభివద్ధి కేంద్రంగా ఎదగాలని అందు కొరకే తెలంగాణ ఉద్యమాన్ని వరంగల్ కేంద్రంగా ప్రారంభించడం జరిగిందని ప్రముఖ సామాజిక ఆర్థికవేత్త ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ అభిప్రాయపడ్డారు. మాజీ కార్పొరేటర్స్ పెద్ది వెంకట్‌నారాయణ గౌడ్, రావుల సదానందం రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ లీడర్లు నరసింగరావు రాఘవేందర్, అల్లం మల్లికార్జున రావు, సాయిని నరేందర్, వడ్లాల నగేష్, పాత్రికేయులు ప్రసంగిం చారు. ముఖ్యమంత్రితో పాటు వరంగల్ జిల్లా మంత్రులను ప్రజా ప్రతినిధులను కలిసి ఈ మేరకు విజ్ఞాపన పత్రం సమర్పించి వరంగల్ నగరాన్ని ఒకే జిల్లాగా రూపుదిద్దాలని నగరాన్ని సర్వతో ముఖాభివద్ధి దిశలో ప్రయాణం చేయడానికి తగిన ప్రణాళికలు రచించి అభివద్ధి ప్రదాతలుగా మిగలాలనని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఉత్తర తెలంగాణ అభివద్ధిని దష్టిలో పెట్టుకొని అందరు సహకరించాలని సభ తీర్మానించింది.

వ్యక్తి జీవితంలో పుస్తక పఠనం భాగం కావాలి

ప్రతి ఒక్కరూ పుస్తకం చదవడం అలవర్చుకోవాలి

నవతెలంగాణ గైడ్ గాదె ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రతివ్యక్తి జీవితంలో పుస్తక పఠనం భాగం కావాలని, ప్రతి ఒక్కరూ పుస్తకం చదవడం అలవర్చు కోవాలని నవతెలంగాణ గైడ్ గాదె ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం హనుమకొండ బాఫీస్ట్ చర్చ్ కాంప్లెక్సోని ఏ-టు జెడ్ మెడికల్ షాప్ పక్కన 'నవ తెలంగాణ' పబ్లిషింగ్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభాకర్‌రెడ్డి హాజరై ముందుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ నవతెలంగాణ' పుస్తక ప్రదర్శనలో పుస్తకాలు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పుస్తక పఠనం వలన ప్రతివ్యక్తి జీవితంలో విజ్ఞానం పెరుగుతుందని, విద్యార్థులు కూడా మహనీయుల పుస్తకాలు చదివి ప్రేరణపొంది విజ్ఞానం పెంపొందించు కోవాలని సూచించారు. నవ తెలంగాణ' బుక్‌హౌస్ మేనేజర్ బండారి బాబు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశామని, ప్రతి పుస్తకంపై 0నుండి20శాతం వరకు రాయితీ ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శన ఈ నెల చివరి వరకు కొనసాగుతుందని, పుస్తకాలు కావాల్సిన వారు 9490099197నెంబర్‌కు ఫోన్ చేసి పుస్తకాలు కొనుగోలు చేయవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 'నవ తెలంగాణ' పత్రిక వరంగల్ రీజినల్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్‌రావు, హన్మకొండ రిపోర్టర్ మండ రాజేష్, డిటి. శ్రీనివాస్ నవతెలంగాణ పుస్తక అభిమానులు నీరటి సతీష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మానసిక ఒత్తిడి దూరం

నవతెలంగాణ స్వతంత్ర దినోత్సవాల వారోత్సవంలో భాగంగా మంగళవారం నవతెలంగాణ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. మొదటగా ఎంబీబీఎస్ డాక్టర్స్ అమోఘకతి, రోహన్ పుస్తకాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ పుస్తక ప్రదర్శనలో చాలా రకాల పుస్తకాలున్నాయని,ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. పుస్తక పఠనంతో మానసిక ఒత్తిడిని దూరం పెట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నవతెలంగాణ బుక్‌హౌస్ మేనేజర్ బండారి బాబు, అఖిల్, రవీందర్ నవతెలంగాణ పుస్తక అభిమానులు పాల్గొన్నారు.

మడికొండ టెక్స్‌టైల్ పార్క్‌లో గ్రీన్ టెక్నాలజీ వర్క్‌షాప్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మడికొండ టెక్టైల్స్ పార్క్ నందు పవర్ లూమ్ క్లస్టర్ వరంగల్ ఆధ్వర్యంలో సిడ్బి ఇంటర్వెన్షన్ సహకారంతో గ్రీన్ టెక్నాలజీ వర్క్‌షాప్ కార్యక్రమంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మడికొండ టెక్స్‌టైల్ పార్క్‌లో పవర్ లూమ్ క్లస్టర్ సూరత్, సోలాపూర్ నుంచి వచ్చి ఇక్కడ వర్క్ నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకునేలా సీఎం రేవంత్‌రెడ్డి దష్టికి తీసుకెళ్లి



పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం స్మృతి, ప్రొఫెసర్ పద్మనాభం, గౌరవ అధ్యక్షుడు స్వామి, అధ్యక్షుడు శ్రీరాములు, నేత కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలి

హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మహిళలు అభివృద్ధిలోకి రావాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం మండలంలోని జీలగుల గ్రామంలో నాటు కోళ్ల ఫారాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో స్వశక్తి సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఇస్తున్న రుణాలు సద్వినియోగం అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామాలల్లో సిఏలు పది రోజులకోసారి యూనిట్‌ను చెక్ చేయాలన్నారు. మహిళలు ఎంటర్ప్రైజెస్, పెట్రోల్ బంక్, ఇతరత్రా ఏవి పెట్టుకున్న రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా



ఉన్నామన్నారు. అనంతరం తెలంగాణ గురుకుల సంక్షేమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. సరైన భోజనం కల్పిస్తున్నారా కూడా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతోకలిసి భోజనం చేశారు. ఆమె వెంట ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, తాసిల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఐకెపి ఎపిఎం రవీందర్, ఎంఈఓ రామకిషన్ రాజు, కార్యదర్శి శ్రీనివాస్, తదితరులున్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద తహసీల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో విజయ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్ 91మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులను అందజేశారు.

ది విశాల సహకార సంఘాన్ని సందర్శించిన కలెక్టర్

ది విశాల సహకార సంఘం లిమిటెడ్ ఎల్కతుర్తి సంఘను, హనంకొండ కలెక్టర్ ప్రావీణ్య సందర్శించి రైతు రుణమాఫీ అయినా రైతులు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని సూచించారు. సొసైటీ పరిస్థితి అడిగి తెలు సుకున్నారు. ఫెర్టిలైజర్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

విద్యార్థులు సన్మార్గంలో పయనించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా

యాంటీ నార్కోటిక్స్ అండ్ యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

విద్యార్థులు సన్మార్గంలో పయనించాలని, ర్యాగింగ్ లేదా మాదకద్రవ్యాలను అలవాటు చేసుకో వద్దని వరంగల్ పోలీసు కమిషర్ అంబర్‌కిషోర్‌ఝా సూచించారు. మంగళవారం నిట్ సెమినార్ హాల్ కాంప్లెక్స్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్స్ అండ్ యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా హాజరై విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు తమ కెరీర్‌పై దష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు వారి ఆకాంక్షలకు అనుగుణంగా జీవించాలని, ర్యాగింగ్ లేదా మాదకద్రవ్యాలలో పాల్గొనవద్దని ఆయన అన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ర్యాగింగ్ లేదా నార్కోటిక్స్‌లో పాల్గొన వద్దని సూచించారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ ర్యాగింగ్, నార్కో టిక్స్ పట్ల ఇన్స్టిట్యూట్‌కి జీరో టాలరెన్స్ అవలంబన ఉందన్నారు. "విద్యార్థులను మంచి పౌరుడిగా గుర్తించడానికి అధ్యాపకులతో కూడిన కమిటీలను రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ షేక్ సలిమా, ఏసీపీ తిరుమల్, నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య సిఐ వై.సుధాకర్‌రెడ్డి, ఎస్ఐ వి.నవీన్‌కుమార్ వి.లవన్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టాలి

ప్రణాళికాబద్ధంగా నాటుసారాపై ఉక్కుపాదం మోపాలి

ఆగస్టు 31నాటికి నాటుసారా రహిత జిల్లాగా మార్చాలి

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

ప్రణాళికాబద్ధంగా నాటుసారాపై ఉక్కుపాదం మోపాలని, ఆగస్టు 31నాటికి వరంగల్ జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ కలెక్టరేట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎక్సైజ్ అండ్ ఇన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలహాసన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పల్లెలు, తండాలను పట్టి



పీడిస్తున్న నాటుసారాను తుదిముట్టించడానికి అందరూ పూర్తిస్థాయిలో పని చేయాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వీబీ కమలహాసన్‌రెడ్డి సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి ఎక్సైజ్ అండ్ ఇన్ఫోసిమెంట్ అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా నాటుసారా తయారీ తయారీకి వినియోగించే బెల్లం, ఆలం సరఫరాపై గట్టి నిఘా పెట్టాలని, సరఫరా చేస్తున్న వ్యక్తులపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. నాటుసారాతో పాటు డ్రగ్స్ ఎన్‌డిపిఎస్ కేసులపై దష్టి పెడుతూనే మరోపక్క పెండింగ్ నిందితులకు నోటీసులు ఇచ్చి వారిని కోర్టు రప్పించాలన్నారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఎక్సైజ్‌కు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని, నాటుసారా, గంజాయి, ఇతర డ్రగ్స్‌పై కలిసి సమిష్టిగా పని చేసి ముందుకు సాగుతామని పేర్కొన్నారు. సమావేశంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావుతో పాటు ఐదు జిల్లాల ఎక్సైజ్ సూపరిండెంట్లు, సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టాలి

సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ

ఘనంగా మోషన్ కళాశాల ఫ్రెషర్స్ వేడుకలు

నవతెలంగాణ-నయీమ్‌నగర్

విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టి విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో మోషన్ జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. సెలబ్రేషన్స్‌కు ముఖ్య అతిథిగా సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీ నారాయణ హాజరై ప్రసంగించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి అప్పులు తెచ్చి మంచి కళాశాలలో జాయిన్ చేయించారు, దాన్ని విద్యార్థులు గుర్తుంచుకొని



ఎప్పటికప్పుడు తమను తాము మెరుగుపరుచుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసేందుకు అనేక సాధనాలు మనకు అందుబాటులో ఉన్నాయని వాటిలో ముఖ్యంగా మొబైల్ దానిని విద్యార్థులు రెండేండ్లు పక్కకు పెట్టాలని సూచించారు. విద్యార్థులు తమతో తామే పోటీ పడుతూ ఇంతకు ముందు కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కషి చేయాలని అన్నారు. విద్యార్థులు తము నేర్చుకునే దానిని కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని, ఇష్టంగా నేర్చుకుంటే లక్ష్యాన్ని చేరుకోవడం సులభం అవుతుంది అన్నారు.కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ రెండేండ్లు కష్టపడిన వారు ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని తెలిపారు. సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్స్ చిత్ర గణేష్, శరత్, పేరుమాండ్ల అనిల్, కాలేజీ కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్, సాహిల్ కత్యాల్, మోహన్ మంగళం, ప్రదీప్ పట్కార్, దమన్, అవినాష్, సురేందర్, కాలేజీ సిబ్బంది మురళి, రమేష్, సాగర్, రాజు, శశి, శివ, అరుణ్, రవళి, అరుణ, శిల్ప, మమత తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఆర్ఎఫ్‌లో వరంగల్ ఎన్ఐటీకి 21ర్యాంకు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్‌లో ఎన్ఐటి వరంగల్ 21 ర్యాంక్‌ను పొందింది. సోమవారం సాయంత్రం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ 2024లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ ఇంజనీరింగ్ కేటగిరీలో 21వ ర్యాంక్‌ను నిలుపుకుంది. ఎన్ఐటి వరంగల్ ఓవరాల్ కేటగిరీలో 53వ



ర్యాంక్‌ను పొందింది. ఎన్ఐటి వరంగల్ ఇంజినీరింగ్, ఓవరాల్ కేటగిరీ గత ఏడాది ర్యాంకులను నిలబెట్టుకుంది. ఎన్ఐటి వరంగల్ మేనేజ్మెంట్ విభాగంలో మొదటిసారి పాల్గొని 100 ర్యాంక్‌ను పొందింది. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంక్‌ను వివరంగా విశ్లేషించుకొని ర్యాంక్‌ను మెరుగుపరచడానికి కషి చేసామ్తన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ జాగిలానికి ఘన సత్కారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సుదీర్ఘ కాలంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ విభాగానికి సేవలందించిన పోలీస్ జాగిలానికి అధికారులు మంగళవారం ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగ విరమణ పొందుతున్న



పోలీస్ జాగిలం బిట్టును ఘనంగా సత్కరించారు. 2013 డిసెంబర్ 26వ తేదిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ జాగిలాల విభాగంలో చేరి బిట్టుపేరుతో స్నిఫర్ డాగ్‌గా సుమారు 11ఏండ్ల పాటు పోలీస్ శాఖకు సేవలందించింది. ప్రధానం ఈ జాగిలం ప్రధాన మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రులతో పాటు ఇతర వి.ఐ.పిలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పర్యటించే సందర్భాల్లో పేలుడు గుర్తించడంలో కీలకంగా నిలిచింది. ఉద్యోగ వీరమణ పొందిన పోలీస్ జాగిలం బిట్టుకు హ్యాంగ్లర్‌గా కానిస్టేబుల్ ప్రభాకర్ వ్యవహరించేవాడు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో జాగిలం విభాగం చాలా కీలకమని, నేరస్తులను పట్టుకోవడంతో పాటు, ప్రేలుడు పదార్థాలతో పాటు ప్రస్తుతం నూతనంగా మత్తు పదార్థాలను గుర్తించడంలో పోలీస్ జాగిలాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ అనంతయ్య, ఆర్ఐలు శ్రీనివాస్, స్పర్జన్‌రాజ్, శ్రీధర్, చంద్రశేకర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌కుమార్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ ఆనంద్‌తో పాటు ఇతర డాగ్ స్క్వాడ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

అవయవ దానం చేయడం వల్ల పునర్జన్మనందించవచ్చు
జేఏసీ సంఘ రాష్ట్ర సభ్యుడు ఆరుముళ్ళ రాజు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అవయవ దానం చేయడం వల్ల పునర్జన్మను ప్రసాదించవచ్చని జేఏసీ సంఘ రాష్ట్ర సభ్యుడు డాక్టర్ ఆరుమూల రాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గడ్డిగానిపల్లె మండల పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జేఏసీ సంఘం రాష్ట్ర సభ్యుడు డా ఆరుమూల రాజు మాట్లాడుతూ మనదేశంలో ప్రతి 15 నిమిషాల ఒకరు అవయం మార్పిడి కోసం బాధితులు ఏర్పడుతున్నారని, ప్రమాదంలో బాధిత ప్రజలు మరణించడం జరుగుతుందని, దాతలు మాత్రం ముందుకు రావడం లేదని, అవయవ దాతలు దానం చేయుటకు ముందుకు రాకపోవడం వలన మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని, అవయవాలు దానం చేసే దాతల సహకారంతో కొంత మంది బాధితులకు అవయవాలు అందించి చాలామందికి పునర్జన్మ ఇవ్వవచ్చన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఛైర్మాన్ వెంకట్‌నారాయణ, కృష్ణ స్వామి, జగన్, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు సత్యవతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 16న గాంధీభవన్‌కు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు అందరూ రావాలి
ఉద్యమ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర సంఘం పిలుపు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఈనెల 16వ తేదీన శుక్రవారంగాంధీభవన్ హైదరాబాద్‌కు నిరుద్యోగ కళాకారులు అందరూ రావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల సంఘం భూపాలపల్లి జిల్లా కళాకారుల సంఘం నాయకుడు కొండగొర్ల రాజ సడవల్లి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆనాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం కళాకారులు గోని, గొంగడేని, కాలికి గజ్జలు కట్టి డప్పు సంకనేసి పోరు పాటలు పాడితే గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 550 ఉద్యోగాలు ఇచ్చారని, ఇంకా ఎందరో ఉద్యమ నిరుద్యోగ కవులు, కళాకారులు రచయితలు కేవలం ఆట పాటని దరువునే నమ్ముకొని బతుకుతున్న కళాకారులకు న్యాయం జరగలేదన్నారు. కనుక కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి ఇంకా వెయ్యి ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలని రాజ్ సడవల్ కోరారు. కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ఎక్కడైతే గాంధీ భవన్ ముందట మాట ఇచిన్నారో యావత్ తెలంగాణ ఉద్యమ కళాకారుల అందరికి ఉద్యోగాలు ఇచ్చేదాకా ఆటపాటతో ధూంధాం కార్యక్రమం, ఉద్యోగ ప్రకటన చేసేదాకా చేద్దామని, కళాకారులు 16వ తేదీన శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు హైదరాబాద్ కు రావాల్సిందిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నిరుద్యోగ కళాకారుడు రాజ్ సడవల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా
వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్‌లు ఎన్నిక





నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా వేముల శ్రీకాంత్ నేరెళ్ల జోసెఫ్ లను ఎన్ను కున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా నిర్మాణ మహాసభలు జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో స్థానిక రావి నారాయణరెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగాసీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి నూతన కౌన్సిల్ సభ్యులుగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న వేముల శ్రీకాంత్‌ను ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న నేరెళ్ల జోసెఫ్‌ను జిల్లా సమితిలోకి తీసుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్‌లు మాట్లాడుతూ సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకోవడాన్ని హర్షిస్తూ, పార్టీ కార్యక్రమంలో పాల్గొంటూ జిల్లాలో పార్టీని బలోపేతం కొరకు తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తామని తెలిపారు.

తండ్రిపై దాడి చేసిన కూతురు అల్లుడు
కేసు నమోదు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆస్తి కోసం కన్న తండ్రిపై చిన్న కూతురు, దత్తత తీసుకున్న అల్లుడు దాడి చేయించిన సంఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కారల్ మార్క్స్ కాలనీకి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు వేల్పుల మల్లేష్‌ను అతని చిన్న కూతురు మహేశ్వరి, దత్తత తీసుకున్న అల్లుడు లక్ష్మారెడ్డి, నలుగురు గుర్తుతెలియని వ్యక్తులతో ఇంట్లో ఒంటరిగా ఉంటున్న మల్లేష్‌పై దాడి చేయించడంతో అతని రెండు కాళ్లు విరిగిపోయాయి స్థానికుల సమాచారంతో 108 లో వేల్పుల మల్లేష్‌ను భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తన తండ్రిపై మా చెల్లి అయిన మహేశ్వరి అతని భర్త లక్ష్మారెడ్డి లు దాడి చేశారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గాయపడిన వేల్పుల మల్లేష్ పెద్ద అల్లుడు జగన్మోహన్‌రెడ్డి రాజేశ్వరిలు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇల్లు కూలి వృద్ధురాలికి తీవ్రగాయాలు
పరిస్థితి విషమం
వరంగల్ ఆస్పత్రికి తరలింపు..



నవతెలంగాణ-రేగొండ:

ఇల్లు కూలి రేగొండ మండల కేంద్రంలోనిలోని రావులపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి లక్ష్మి ఇల్లు కూలి తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఆస్పత్రికి తరలించారు. స్థానికుల వివరాల మేరకు రావులపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి సోమవారం అర్ధరాత్రి తన మట్టి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో మూడు గంటలకు ఒకసారిగా ఇంట్లో ఉన్న గోడ కూలి లక్ష్మీపై పడడంతో తీవ్ర గాయాలై అపస్మారకస్థితికి వెళ్ళిపోయింది. వెంటనే తన భర్త రాజయ్య బయటికి వచ్చి కేకలు వేయడంతో ఇంటి పక్కన ఉన్న లింగయ్య శ్రీను, నాగరాజు వచ్చి ఆమెపై పడిన మట్టి పెల్లలను తీసేసి 108 లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చాతి, కాలుకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఆస్పత్రికి తరలించారు. సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి మట్టి ఇల్లు కూలి తీవ్ర గాయాలైన లక్ష్మిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా సమాచారం తెలుసుకున్న రేగొండ తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మంగళవారం రావులపల్లి గ్రామంలో సంఘటన స్థలానికి వెళ్లి జరిగిన సంఘటనను వారు పరిశీలించారు. ప్రమాద వివరాలను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి సాయం అందే విధంగా ప్రభుత్వానికి నివేదికను పంపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో గిరిదావర్ జూపాక నరేష్, పంచాయతీ కార్యదర్శులు తుల్జారాణి, కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కారోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పలిమెల ఆరోగ్య మందిర్‌ను సందర్శించిన ఆరోగ్యశాఖాధికారి
వైద్య సిబ్బందితోరివ్యూ మీటింగ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి పరిధిలోని పలిమెల మండలంలోని ఆస్పిరేషన్ బ్లాక్ కింద గుర్తించినందున పలిమెల మండలంలోని పంకెన , పలిమెల, నీలంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో వైద్య ఆరోగ్య సిబ్బందికి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. ఈసందర్భంగా సిబ్బంది రికార్డులను తనిఖీ చేసి ఇంకా మెరుగుపడే విధంగా చేయాలని సలహాలు సూచనలు ఇచ్చారు. ఒక్కొక్క ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ వారికిచ్చిన జనాభా ప్రాతిపదికంగా అన్ని రకాల సేవలను వారి వారి టార్గెట్లను చేరుకోవాలని చెప్పారు. గర్భిణీల నమోదు మొదటి 12 వారాల లోపే నమోదు చేసుకోవాలని వివరించారు.0 నుండి 1 సంవత్సరం,1నుండి2 సంవత్సరాలు, 3నుండి 5 సంవత్సరాలు, 6నుండి10 సంవత్సరాలు, 11నుండి 18సంవత్సరాలు,19నుండి 30 సంవత్సరాలు ఎందరున్నారని వయసులో వారీగా రికార్డ్ చేసుకోవాలన్నారు. హైపర్ టెన్షన్ డయాబెటిస్ మీ గ్రామాల మొత్తం టార్గెట్ కు 52 శాతం ఉంటాయని తెలియపరిచారు. గ్రామంలో పారిశుద్ధంపై గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియపరచాలన్నారు. ఏదైనా అత్యవసర సేవలు అవసరం ఉన్నట్లయితే 108 వాహన ఉచిత సేవలను చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి డాక్టర్ ఉమాదేవి, అంబటిపల్లి డిడిఓ, మౌనిక హెల్త్ అసిస్టెంట్, సత్యనారాయణ ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలి

రాష్ట్రానికి కేంద్ర పంచాయతీరాజ్ శాఖ లేఖ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం గత నెలలోనే కసరత్తు చేసినా ఆశించిన మేరకు పురోగతి లేకపోవడంతో అనిశ్చితి నెలకొన్నది.. ఇదే సమయంలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి రాష్ట్రానికి లేఖ వచ్చింది. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్న టైంలో ఈ లేఖ రావడం గమనార్హం. రాష్ట్రంలో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్నందున కేంద్రం నుంచి నిధులు విడుదల కావాలంటే ఎన్నికైన స్థానిక పాలనా వ్యవస్థ అనివార్యం కావడంతో ఈ లేఖ రాసినట్లు రాష్ట్ర అధికారులు భావిస్తున్నారు. అయిదే విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెండు రోజుల్లో రాష్ట్రానికి రానున్నారు. పంద్రాగస్టు తర్వాత దీనిపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఒకేసారి నిర్వహించాలని సర్కార్ భావన

తొలుత రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలతో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని భావించింది. కాని సుప్రీంకోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లు ఖరారు కావాల్సి ఉంది. ఇందు కోసం కసరత్తు మొదలైనా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి పోలింగ్ బూత్‌లవారీగా ఓటర్ల జాబితా రాకపోవడంతో ఆ ప్రక్రియ అర్ధాంతరంగా ఆగిపోయింది. మరోవైపు కులగణన చేపట్టిన తర్వాత బీసీల జనాభా పై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నా ఆ ప్రాసెస్‌కు సమయం పట్టొచ్చన్న భావనతో ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవాలని రాష్ట్ర సర్కార్ భావించింది. రైతు రుణమాఫీని పంద్రాగస్టులోపే పూర్తి చేస్తామంటూ సీఎం గతంలోనే స్పష్టం చేశారు. ఇప్పటికే రెండు విడతల్లో రూ.లక్షన్నర వరకు రుణం ఉన్న రైతులకు ప్రభుత్వం మాఫీ చేసింది. తుది విడత



రుణమాఫీ కోసం కసరత్తు జరుగుతున్నది. ఫైనల్ ఫేజ్ కంప్లీట్ అయితే రైతుల్లో భారీ స్థాయిలో ఉపశమనం కలుగుతుందని, వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పొలిటికల్‌గా ప్రయోజనం ఉంటుందని కాంగ్రెస్ నేతల భావన.

రాష్ట్రంలో మొత్తం పంచాయతీలెన్నీ..

మహదేవపూర్ మండలంలో 18 గ్రామ పంచాయతీలున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 12,751 గ్రామ పంచాయతీలు (కొత్తగా ఏర్పాటు చేసినవి కలిపితే మొత్తం 12,772) ఉన్నాయి. మొత్తంగా 12,772 మంది సర్పంచ్‌లను, సుమారు 1.27 లక్షల మంది వార్డు సభ్యులను ప్రజలు ఎన్నుకోవాల్సి ఉన్నది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం (2018) ప్రకారం సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన తర్వాత పర్సన్ ఇన్‌చార్జిలను నియమించే అవకాశం లేదు. దీంతో పాటు సకాలంలో ఎన్నికలు జరగకపోతే గ్రామ పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాల్సి ఉంటుంది.

పంచాయతీ ఎన్నికల ప్రతిపాదనలు..

భారత రాజ్యాంగం ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల ఐదేళ్ల పదవీకాలం ముగిసేలోపే.. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికలు పూర్తి చేయాలి. ఈ క్రమంలో రాష్ట్రంలో జనవరి లేదా ఫిబ్రవరిలో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ప్రభుత్వానికి గతంలోనే ప్రతిపాదనలు పంపినట్టు తెలిసింది. కాని దీనిపై గత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఆ వెంటనే లోకసభ ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో కనీసం ఆరు నెలల వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోయింది. దీంతో అప్పటివరకు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం కొన సాగించింది.

అక్టోబర్ తర్వాతే..

పంచాయతీ ఎన్నికలు తొందరగా నిర్వహించాలని కేంద్రం సూచిస్తూ ఉంటే అక్టోబర్ తర్వాత నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయం కాంగ్రెస్ నేతల నుంచి వ్యక్తమవుతున్నది. బీసీ రిజర్వేషన్ల ఖరారుపై ఆధారపడి ఎన్నికల తేదీలు ఫిక్స్ కావాల్సి ఉంటుంది. బీసీ జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ల ఖరారు చేయాల్సి ఉన్నందున క్షేత్రస్థాయి అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉంది.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించొద్దని సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా జనాభా దామాషా ప్రకారం పోగా మిగిలింది బీసీలకు కేటాయించాల్సి ఉంటుంది. రిజర్వేషన్ ఖరారులో ఏ మాత్రం తేడాలొచ్చినా అది కోర్టుకు చేరి మొత్తం ఎలక్షన్ పైనే ప్రభావం చూపుతుందన్నది ప్రభుత్వ ఆందోళన. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించి 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించడంతో పలువురు కోర్టుకు వెళ్లారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక సౌకర్యాలు కల్పించాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక సౌకర్యాలైన బాత్‌రూమ్స్ లేక విద్యార్థులు ఆరు బయటకి వెళ్ళవలసిన పరిస్థితి నెలకొందని, ఈసమస్య లన్నింటిని కళ్ళ ఎదుట కనిపిస్తున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని తక్షణమే కళాశాల విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యార్థులు అందరితో కలిసి నిరసన తెలిపారు. తక్షణమే సమస్యలన్నింటిని దృష్టిలో ఉంచుకొని సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. లేనిఎడల విద్యార్థులు అందరితో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యకమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాలేజీ కమిటీ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు గణేష్, నరేష్, కాలేజ్ కమిటీ సభ్యులు రాము, లక్ష్మణ్ సాయి, తేజ, తదితరులు పాల్గొన్నారు.





గుండెపోటుతో ఉదయం తండ్రి.. సాయంత్రం కుమారుడు మృతి
పెద్దంపేటలో విషాద ఛాయలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన బీసుల లక్ష్మయ్య (60) సంవత్సరాలు కొడుకు అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితం కావడంతో తనకు దొరికిన కాడ అప్పు తెచ్చి కొడుకు ఎలా బాగుపడతారని చిన్నతనంలోనే కాళ్ల నొప్పులు వాపులు రావడంతో ఎలా బతికించాలని ఆలోచిస్తూ సోమవారం ఉదయం హఠాత్తుగా గుండెపోటు రావడంతో బీసుల లక్ష్మయ్య మృతిచెందాడు. గ్రామస్తులు, బంధుమిత్రులతో కలిసి తండ్రి అంత్యక్రియలు పూర్తి చేసి ఇంటికి రాగానే హఠాత్తుగా తండ్రి మరణం తట్టుకోలేక కొడుకు కృష్ణరాజు(30) గుండెపోటు రావడంతో వెంటనే గ్రామస్తులు, కుటుంబ సభ్యులు భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందారు మృతుడు కృష్ణంరాజుకు భార్య 9 నెలల కుమారుడ. ఉన్నారు ఒకే రోజు తండ్రి కొడుకులు చనిపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తుల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇలాంటి సంఘటనలో మండలంలో ఎప్పుడు ఎక్కడ జరగలేదని అంత్యక్రియలకు వచ్చినవారు అంటున్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం దష్టకరమనే గ్రామస్తులు పేర్కొంటున్నారు విషయం తెలుసుకున్న మహదేవ్‌పూర్ తాజా మాజీ జడ్పీటీసీ భర్త ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ అక్కడికి వెళ్లి కొంతమేరకు ఆర్థిక సాయం చేసి కుటుంబాన్ని ఓదార్చారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కోల్ బెల్ట్ :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం భూపాలపల్లి పట్టణ టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గెద్దాడ రాము, జిల్లా సెక్రెటరి మేర సురేష్‌ల ఆధ్వర్యంలో అసోసియేషన్ ఎన్నిక జరిగింది. పట్టణ అధ్యక్షులుగా బొల్లం అనిల్‌కుమార్, సెక్రటరీగా గంధాల సంతోష్, జాయింట్ సెక్రటరీ గా మహేష్, కోశాధికారిగా అట్కాపురం సురేందర్, ఉపాధ్యక్షులుగా ముద్దసాని స్వామి, గౌరవ అధ్యక్షులుటగా కొండబత్తుల శంకర్, ప్రచార కార్యదర్శిగా తాడెం సంతోష్, కార్యవర్గ సభ్యులుగా ప్రదీప్, శ్రీకాంత్, అశోక్‌లను ఎన్నుకున్నారు.

అడిచర్ల శ్రీనివాస్‌కు నల్లవజ్రం పురస్కారం
అభినందించిన జీఎం



నవతెలంగాణ-కోల్ బెల్ట్ :

భూపాలపల్లి ఏరియా సింగరేణిలో కేటికే-1లో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న అడిచర్ల శ్రీనివాస్‌కు నృత్యంలో ప్రతిభ కనబరుస్తున్నందుకుగాను తారా అకాడమీ, హైదరాబాద్ వారు నల్లవజ్రం పురస్కారంతో సత్కరించారు. వారు ఈనెల 10, 11 తేదీలలో రామగుండంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్‌కు పురస్కారం అందజేశారు. శ్రీనివాస్ గతంలో కొలిండియా స్థాయి నృత్య ప్రదర్శనలో ఐదు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్, ఒక బ్రాంజ్ మెడల్ సాధించారు. నల్లవజ్రం పురస్కారం అందుకున్నందుకు గాను శ్రీనివాస్‌ను భూపాలపల్లి ఏరియా జీఎం అభినందించారు.

స్నేహితుడికి రూ.15 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల:

గత పది రోజుల క్రితం ప్రమాదంలో గాయపడిన మిత్రుడికి రూ.15వేల ఆర్థిక సాయాన్ని అం దించి మానవత్వాన్ని చాటుకున్న తోటి మిత్రులు. మండల కేంద్రానికి చెందిన రౌతు హరీష్ గత పది రోజుల క్రితం ప్రమాదవశాత్తు ప్రమాదంతో తలకు తీవ్రంగా దెబ్బతగిలి సర్జరీ అయింది. విషయం తెలుసుకున్న 2009-10 పదవ తరగతి మిత్రులందరూ కలిసి రూ.15వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో తోటి మిత్రులు లవన్‌బాబు, శరత్, నరేష్, కుషన్, హరీష్‌లు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి మహిళ మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కౌసల్య (75) అనే మహిళ ఉదయమే ఇంటి పని ముగించుకొని బట్టలు ఉతికి ఆరేయడం కోసం ఇంటి ముందు ఉన్న ఇనుప తీగపై బట్టలు ఆరేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ కలిగి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-చిట్యాల:

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జుకల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్,పోటీల విజేతలకు జూకల్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిని చిట్యాల ఎంపీడీవో జయశ్రీ చే బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కృష్ణ. ఫీల్డ్ అసిస్టెంట్ చిరంజీవి, కారోబార్ భద్రయ్య ఉపాధ్యాయులు రాధికరాణి. మమత. ఉమాదేవి, రంజిత్ కుమార్, స్వరూప. డాక్టర్ ఎండీ రఫీ, రూపశ్రీ, రవీందర్, శ్రీనివాస్, యోగనంద చారీ. రామకృష్ణ ప్రసాద్‌లుపాల్గొన్నారు.

తాడిచెర్ల ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ
విద్యార్థులకు ఐడీకార్డులు, బెల్టులు పంపిణీ..



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడిని నిజ జీవితంలో ఆచరించి చూపించిన తాడిచెర్ల ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గజాడి మహేష్ నిరూపించారు. మహేష్ తండ్రి స్వర్గీయ గజాడి సడవలి జ్ఞాపకార్థంగా 12 సంవత్సరాలుగా ఒకే పాఠశాలలో విధులు నిర్వహించి పనిచేసిన పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి నిమిత్తం రూ.15 వేల విలువగల ఆర్వో మిషన్ అందజేశారు. మహేష్ చేసిన సేవలను కొనియాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం అధ్యక్షతన విజయవంతంగా కార్యక్రమం నిర్వహించారు. అలాగే తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థికి ఐడి కార్డ్ , బెల్ట్‌లు కూడా వితరణ చేశారు. ఈకార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ లక్ష్మణ్ బాబ,. తాడిచర్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మల్కా భాస్కర్‌రావు, రామారావుపల్లి ప్రధానోపాధ్యాయుడు పద్మ, రుద్రారం ఉపాధ్యాయులు సుధాకర్, అరుణ్ కుమార్, కవిత, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో..
ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు



నవతెలంగాణ-చిట్యాల:


పూర్వ విద్యార్థుల చొరవ, దాతల సహకారంతో మండలంలోని చల్లగరిగె గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోచదువుచున్న విద్యార్థులకు పాఠశాల స్థాయిలో కంప్యూటర్ విద్యను పరిచయం చేయాలని, విద్యార్థులలో కంప్యూటర్‌నైపుణ్యాన్ని పెంపొందిచాలనే ఆలోచనతో దాతలను సమన్వయం చేయడంలో అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కలిసికట్టుగా దాతలను సమీకరించి కంప్యూటర్లు ఫర్నిచర్ తో పాఠశాలలో ఒక గదిని ప్రత్యేకకంగా ల్యాబ్ కు అనుగుణముగా తీర్చిదిద్దారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసిన దాతలలోయూత్ ఫర్ సేవ హైదరాబాదు (స్వచ్ఛంద సంస్థ), కంప్యూటర్ల సీపీయూలు, బ్యాటరీలు అనుబంధ పరికరాలు సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, ఇబ్రహీంపట్నం హైదరాబాద్, కంప్యూటర్ గది ఫర్నిచర్ డాక్టర్ కర్రె . ప్రేమ్‌నాథ్ రెడ్డి పాఠశాల పూర్వ విద్యార్థి, ఎలక్ట్రికల్ సేవలు కర్రె. దేవేందర్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి, ల్యాబ్ పనుల సమన్వయకర్తలు జాలిగెపు రవీందర్, పాఠశాల పూర్వ విద్యార్థిలు ఉన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఈ కంప్యూటర్ ల్యాబ్ ను తేదీ: స్వాతంత్ర దినోత్సవం సందర్భమున పాఠశాల మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కంప్యూటర్ విద్య అందేటట్లు చేస్తున్నందుకు విద్యార్థులు తల్లి తండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరెడ్డి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తున్నారు. ఈకంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటులో ముఖ్య భూమికను పోషించిన పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుతం రాజ్‌భవన్ లో ఉద్యోగం చేస్తున్న కర్రె అమర్‌నాథ్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

తాడిచెర్లలో పారిశుధ్య పనులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో మండల ప్రత్యేక అధికారి ఆర్.అవినాష్ ఆదేశాల మేరకు విస్తృతంగా పారిశుధ్యం పనులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజుయాదవ్ తెలిపారు. ఈసందర్భంగా తాడిచెర్లలో ఎస్సీ కాలనీకి ట్రాన్స్‌ఫార్మర్ నుంచి రోడ్డుకు ఇరువైపులా చెత్త, చెదారం, జేసీబీతో తుమ్మ పొదలను తొలగించినట్లుగా తెలిపారు.

వేధింపులతోనే వెన్నెల మృతి..
ఎస్సై రేఖ అశోక్



నవతెలంగాణ-గణపురం

భర్త పెట్టే వేధింపులు తటుకోలేకనే వెన్నెల ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రేఖఅశోక్ తెలిపారు. మంగళవారం మృతు రాలు వెన్నెల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన గంపల పద్మ, కోటి, చిన్న కూతురు అయిన వెన్నెల, అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన నోముల రాకేశ్‌ను ప్రేమించి గత రెండున్నర సంవత్సరాల క్రితం ఇద్దరు పెళ్లి చేసుకున్నారు, వారికి ఏడాదిన్నర వయసు గల కొడుకు ఉన్నాడు. గత సంవత్సరం నుండి సదరు రాకేశ్ వేరే వాళ్ళతో అక్రమ సంబంధాలు పెట్టుకుని వెన్నెలని అందంగా లేవు నువ్వంటే నాకు నచ్చడం లేదు అని మానసికంగా, శారీరకంగా వేధిస్తుండగా, సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో రాకేశ్ పెట్టే వేధింపులు భరించలేక వెన్నెల అప్పయ్యపల్లిలోని వారి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానిక తహసిల్దార్ ఎం.మురళీధర్‌రావు సమక్షంలో పంచనామా నిర్వహించి పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవిలు గ్రామస్తులకు సూచించారు. అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంకన, పలిమల ఇతర మారుమూల ప్రాంతాల ప్రజలు 108 సేవలను ఉపయోగించుకోవాలని కోరారు అంబటిపల్లి డీడీవో డాక్టర్ మౌనిక,. డాక్టర్ రఘురామన్. ఎస్‌హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ చిరంజీవి, ఇప్పుడు ఎపిడమాలజిస్ట్ భాషనాయక్, డీడీఎం మధుబాబు హెచ్ఈవో సోనాజి, హెల్త్ విజిటర్లు జి.సమ్మ, లక్ష్మీ, హెల్త్ సూపర్‌వైజర్ మాశుక్అలీ, సత్యనారాయణ హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎంలు బ్యూలా పద్మ శ్రీలత ఆదిలక్ష్మి లావణ్య, ఆశాలు సమ్మక్క పద్మ, సరస్వతీ, శ్రీలత, సంపూర్ణత అభియాన్ మండల్ కో ఆర్డినేటర్ ప్రశాంత్ పాల్గొన్నారు.



మైనార్టీ కళాశాల, పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా కేంద్రంలోని మైనారిటీ జూనియ ర్ కళాశాల తో పాటు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను, మ హాత్మాజ్యోతి భాపూలె రెసిడెన్ని యల్ పాఠశాలను మంగళవా రం కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలన్ని ఎ ప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉండాలని విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల తో మాట్లాడుతూ విద్య ను ఎప్పుడు నిర్లక్ష్యం చేయకూడదని.. విద్యార్థి దశ లో ప్రతీ నిమిషం ఎంతో విలువైనదని నిరంతరం విద్యపైన శ్రద్ధపెట్టి 100 శాతం ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా ? అని కలెక్టర్ వారిని అడిగితెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల ప ట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చుట్టూ పరిసరాలన్నీ ఎప్పుడు పరిశుభ్రంగా పెట్టుకోవాలన్నారు.పాఠశాలలో మౌలికవసతులపట్ల దృష్టి సారించా లన్నారు. అనంతరం విద్యార్థుల వసతి గృహాలను, కళాశాల, పాఠశాలకు సంబంధించిన అంశాలను నిశితంగా పరిశీలించి,నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా ? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకతరగతులను నిర్వహించివారిని ఇంప్రూవ్ చేయాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ పి అనిల్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఫర్టిలైజర్స్‌పై చర్యలు తీసుకోవాలి

- ఆగ్రోస్ సేవా కేంద్రం ముందు రైతుల ఆందోళన



నవతెలంగాణ-జనగామ

స్థానిక పట్టణ కేంద్రంలోని ఎలా ఉన్నా ఫర్టిలైజర్స్ కేంద్రాలలో ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు ఎరువులను అమ్ముతున్నారని డిమాండ్ చేస్తూ రైతుల ఆధ్వర్యంలో ఆగ్రోసేవా కేంద్రం ముందు ఆందోళన నిర్వహించారు వాళ్ళు చేస్తున్న మోసాల పైన జిల్లా వ్యవసాయ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యానాయక్ మాట్లాడుతూ కొన్ని రోజుల కిందట వ్యవసాయ పనుల నిమిత్తం ఎరువులను కొనుగోలు కోసం ఆగ్రో సేవా కేంద్రంలో ఊరియా తీసుకోవడం వెళ్లిన రైతుల దగ్గర నుండి ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా ఒక బస్తా మీద రూ.30 నుంచి రూ.50ల వరకు దోపిడీకి పాల్పడుతున్నారన్న సమాచారం తెలుసుకొని ఉన్నత వ్యవసాయ శాఖ అధికారులకు విన్నవించుకున్న రైతుల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణం అన్నారు వారు ప్రభుత్వ నిర్ణయానికంటే ఎక్కువ తీసుకోవడంతో పాటు సరిగా రైతులతోటి వల్ల ప్రవర్తన కూడా బాగాలేదు అన్నారు అలాగే కొంతమందికి వర్జినల్ బిల్లును కూడా ఇవ్వడంలో నిర్లక్ష్యం ఉన్నారని అడిగిన వారికే ఇస్తున్నారు అన్నారు కాబట్టి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఫర్టిలైజర్ సంస్థ పైన చర్యలు తీసుకోవాలని ఉన్నంత అధికారులకు విన్నవించారు.

సుమారు ఒక రోజుకు రూ.30 వేల దాకా దోపిడీ ఒక ఉర్య బస్తాలలో జరుగుతుందన్నారు తక్షణం గతంలో అక్రమంగా రైతుల దగ్గర నుంచి తీసుకున్న డబ్బు వెనక్కి ఇవ్వకపోతే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉపేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగసందీప్, నాయకులు బోడ రాములు, ఎన్‌హెచ్ఆర్‌సి రాష్ట్ర నాయకులు యాసారపు కర్ణాకర్ మోహన్ మారబోయిన కమలాకర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

సేవా కార్యక్రమాలతోనే ప్రత్యేక గుర్తింపు

నవతెలంగాణ-పాలకుర్తి



సేవా కార్యక్రమాలతోనే ప్రత్యేక గుర్తింపు వస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమా రస్వామిగౌడ్ అన్నారు. వీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మల్లన్న పల్లి ఉన్నత పాఠశాలలో వీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మొలుగూరి యాకయ్య గౌడ్, వెన్నెల సహకారంతో తోటకూరి శ్రీనివాస్ యాదవ్ తో కలిసి విద్యార్థిని, విద్యార్థులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ అభినం దనీయమన్నారు. విద్యార్థిని, విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ అధ్యక్షుడు చింతం వెంకన్న, నాయకులు గర్వందుల వీరస్వామి, మార్తా శేఖర్, సంపత్ మల్లయ్య, ఆగిరెడ్డి శ్రీను, దేవర వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా కాలభైరవ స్వామి బోనాల వేడుకలు

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలో శ్రావణమాసం రెండవ మంగళవారం రోజున నిర్వహించే కాలభైరవ స్వామి ముత్యాలమ్మ బోనాల వేడుకలను ప్రజలు అత్యంత వైభవంగా మంగళవారం నిర్వహించారు. గ్రామప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు వెదజల్లాలని పిల్ల పాపలు ఆరోగ్యాలతో ఉండాలని ఉదయాన్నే కాలభైరవ స్వామి కానుకలు సమర్పించి సాయంత్రం ముత్యాలమ్మ తల్లికి బోనాలతో గుంపులు గుంపులుగా వెళ్లి ముత్యాలమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి వాడే పంటలు వెదజల్లాలని మొక్కులు చెల్లించారు. ఈ బోనాల వేడుకలను తిలకించేందుకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన గడ్డం మల్లయ్య అనారోగ్యం తో మంగళవారం మరణించగా దీప్తి గ్రూప్స్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి భరోసా ఇచ్చి అన్ని విధాలు ఆదుకుంటా నని అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సేన రాష్ట్రకార్యదర్శి, మాజీ ఎంపిటిసి గుగ్గిల నర్సయ్య , చొక్కా రెడ్డి , పసుల సోమ నర్సయ్య , కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మబ్బుకుమార్ (రేవంత్ రెడ్డి) ,మాజీ వార్డ్ మెంబర్ చెరుకు భాస్కర్, చిల ప్పూరం రవి, సవిళ్ల సోమయ్య, గడ్డం యకయ్య, పర్శా రావులు, బాలమల్లయ్య ప్రభాకర్, పురుషోత్తం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వీధి దీపాల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని గ్రామాల్లో నెలకొన్న వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో జేలంధర్ రెడ్డికి మంగళవారం కాంగ్రెస్ నేతలు వినతిపత్రం అందజేశారు. మర్యాద పూర్వకంగా మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్,మాజీజెడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి మండల నేతలతో కలిసారు. మండలంలోని అన్ని గ్రామాల్లో విధి దీపాలు నిర్వహణ ఆగిపోయింది. రానున్న రోజుల్లో గ్రామ దేవతలు పండుగలు, చీకటి సమయాల్లో ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నందున త్వరితగతిన గ్రామపంచాయితీ పరిధిలో నిర్వహణలో ఉన్నటువంటి విధి దీపాలు పనిలోకి వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీసర దిలీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దుసరి గణపతి, మాజీ ఎంపీటీసీ నీలం మోహన్ , మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్, గవ్వల మల్లేష్, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, దామెర నాగరాజు, కారంపూడి చంద్రయ్య, బత్తిని అశోక్, గండి శ్రీను, ఎండి.అబ్బాస్, సుకేశ్, గణేష్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధిపై సీపీఐ(ఎం) బృందంతో ఎమ్మెల్యే పల్లా చర్చలు



నవతెలంగాణ-జనగామ

నియోజకవర్గ అభివృద్ధిపై సీపీఐ(ఎం) జిల్లా ప్రతినిధి బృందంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చర్చించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, సీపీఐ(ఎం)జిల్లా కమిటీ బృందం ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో తగు చర్యలు తీసుకునే విధంగా చర్చలు సాగాయి. జనగామ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వరంగల్ నగరం నుండి జనగామ నియోజకవర్గం వరకు కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అర్బన్ డెవలప్మెంట్‌లో భాగంగా జనగామ మండలంలోని పలు గ్రామాలను కలుపుతూ కుడా రూపొందించిన రూట్ మ్యాప్‌లో ఇంకొన్ని గ్రామాలను కలపాల్సిన ఆవశ్యకత దానివల్ల జరుగు ప్రయోజనాలను డెవలప్‌మెంట్, జనగామ పట్టణ అభివృద్ధికి సంబంధించిన అంశాల సీపీఐ (ఎం) బృందం ఎమ్మెల్యేకు విన్నవించారు. జనగామ పట్టణంలో మంచినీటి శుద్ధమైన జలాలు ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని, పట్టణంలోని బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టాలని, శివారు ప్రాంతాల్లో రోడ్లసమస్య పరిష్కరించాలని, హుస్నాబాద్-జనగామరోడ్డుపై గానుగుపాడు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంచేసి పూర్తిచేయాలని, వడ్ల కొండచీటకోడు వాగులపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలన్నారు.వ్యవసాయ ఆధారితమైన జనగామ నియోజకవర్గంలో పాడి పరిశ్రమ కోళ్ల పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తూ వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఇండస్ట్రీ కారిడార్ ఏర్పాటు కృషి చేయాలన్నారు.

విద్యాపరంగా జనగామకు పాలిటెక్నిక్ కాలేజ్, చంపక్ హిల్స్ గిరిజన వెల్ఫేర్ హాస్టల్ లో గదుల నిర్మాణం సౌకర్యాలు కల్పించాలని చంపక్‌హిల్స్‌లో పీజీ కాలేజీకి కేటాయించిన స్థలంలో కాలేజీ నిర్మాణ పనులు చేపట్టడం కోసం చర్యలు చేపట్టాలని కోరారు. కవులు, కళాకారులు, కళలకు నిలయమైన జనగామ జిల్లాకేంద్రంలో కళల అభివృద్ధి కోసం భవన నిర్మాణం స్థలం కేటాయించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మందులు డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఏసమయంలోనైనా ప్రజా సమస్యల నియోజకవర్గ సమస్యల కోసం తనను సంప్రదించవచ్చని తన శాయశక్తుల పరిష్కారానికి పాటుపడతానన్నారు. అన్నిపక్షాల భాగస్వామ్యంతో జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

ఈ ప్రతినిధి బృందంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి , ఇర్రి అహల్య, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, భూక్యా చందునాయక్ తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలలో త్రిసభ్య కమిటీ విచారణ

- 'నవతెలంగాణ' కథనానికి స్పందన
- కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తాం త్రిసభ్య కమిటీ



నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల పాఠశాలలో మంగళవారం త్రిసభ్య కమిటీ విచారణ చేపట్టింది. గురుకులంలో మైనర్ బాలికపై క్యాటరింగ్ వర్కర్ లైంగిక వేధింపులు శీర్షికన 'నవతెలంగాణ'లో మంగళవారం ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ గురుకుల పాఠశాల ఘటనపై విచారణ కోసం జీసిడిఓ గౌసియా బేగం, డిఆర్‌డిఓ పిడి వసంత, మహిళ శిశుసంక్షేమ శాఖ జిల్లా అధికారిని జయంతిలతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించారు. త్రిసభ్య కమిటీ సభ్యులు గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థినీలతో పాటు వేధింపులకు గురైన విద్యార్థినిని, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను వేరువేరుగా విచారించారు. గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనను క్షుణ్ణంగా పరిశీలించారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేస్తామని త్రిసభ్య కమిటీ స్పష్టం చేసింది.

గురుకులంలో జరిగిన ఘటనను పరిశీలించకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే సమస్య తలెత్తిందని, సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్ పై ఉందని త్రిసభ్య కమిటీ మందలించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో కనిపించని స్వచ్ఛదనం

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. దీంతో గ్రామంలో గల మురుగు నీటి కాలువలు చెత్తాచెదారంతో దర్శనమిస్తూ, దుర్వాసన వెదజల్లుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో గ్రామంలో గల అన్ని వార్డుల్లో కాకుండా ప్రధాన కూడలిలో ఉన్నమురుగు కాలువలు శుభ్రం చేయకుండానే బ్లీచింగ్‌పౌడర్ చల్లి చేతులు దులుపుకున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం నీరుగారిపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు.

వర్షాకాలం మురుగు కాలువల శుభ్రం చేయకుండా ఉం డడంతో రోడ్డుపైన వెళ్తుంటే దుర్వాసన రావడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, దోమల ఉధృతి పెరగడంతో మలేరియా, డెంగ్యూ వంటి రోగాలు ప్రబలే అ వకాశం ఉన్నందున గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గ్రామపంచా యతీ సిబ్బంది ఉన్న ఎవరు పారిశుధ్యం పట్టించుకోవడంలేదని, వారి మాట తీరు కూడా దురుసుగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని పారిశుధ్య పనులు చేపట్టి అంటు రోగాలు నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మండల నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో అమలు చేస్తున్న కార్యక్రమాల పట్ల మంగళవారం కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో కలెక్టరేట్లోని ప్రధాన సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము,జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతీ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులడు తమపరిధిలోని పాఠశాలలను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు. పాఠశాల పరిశీలనలో ఏయే అంశాలను గమనించారు. ఇచ్చిన సూచనలు ఏమిటి? అని ప్రశ్నించి కలెక్టర్ సమాచారాన్ని తెలుసుకున్నారు. విద్యార్థుల నమోదు మధ్యాహ్నభోజన పథక అమలు తీరు, మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనం ఫలితాల మీద సమీక్షించారు. పరిశీలన సమయంలో తరగతి గదిలో ఉపాధ్యాయుని బోధన తీరును, విద్యార్థుల భాగస్వామ్యం గురించి బోధన అభ్యసన ప్రక్రియలో బోధన ఉపకరణాల ఉపయోగం గురించి, ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు గురించి తప్పక పరిశీలించి పలు సూచనలు చేయాలని మండలం అధికారులకు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ సూచించారు. పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో పనుల పురోగతి గురించి ఆయా కళాశాల ప్రిన్సిపాల్‌ను ఇంజనీరింగ్ విభాగం వారిని అడిగితెలుసుకున్నారు. నవంబర్లో నిర్వహించే (నేషనల్ నేషనల్ అచీవ్మెంట్ సర్వే) జాతీయ సాధన సర్వేలో జిల్లా మంచి ఫలితాలను సాధించాలని, దాని కోసం ఇప్పటినుండే పాఠశాల స్థాయి ప్రణాళికను రచించుకొని విద్యార్థులను సన్నద్ధం చేయాలని అధికారులను ఆదే శించారు.

ఉపాధ్యాయులు అనధికారిక సెలవులో గనుక ఎవరైనా ఉన్నట్లయితే వారిపై తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉచిత స్కూల్ యూనిఫామ్‌లు రెండవజత కూడా అన్ని పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు చేరే విధంగా చూడాలని సూచించారు.

నేషనల్ అచీవ్మెంట్ సర్వేకు సంబంధించి ప్రశ్న పత్రాలను జిల్లా స్థాయిలోనే రిసోర్స్ పర్సనల్ ద్వారా త యారు చేయించి మండలాలకు పంపిణీ చేయడం జ రుగుతుందని, వాటిని ఉపాధ్యాయుల ద్వారా విద్యా ర్థులకు అందేవిధంగా విద్యార్థులను నేషనల్ సిమెంట్‌సర్వే (జాతీయ సాధనా సర్వే)కు సంసిద్ధులను చేసే విధంగా తగినచర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం : కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గత పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణలో జరిగిన అభివద్ధి శూన్యం అని, మద్యం అమ్మకాల ద్వారా ఆదాయాన్ని పెంచుకొని పరిపాలనను గాలికి వదిలేసారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ కాలంలో నిర్మించిన ప్రాజెక్టుల్లో కమిషన్లకు కక్కుర్తి పడడంతో నిర్మాణంలో లోపాలు జరిగి పూర్తిగా నిరుపయోగమయాయాని ఆరోపించారు. రైతుకుసాగునీరు ఇవ్వలేదని, భూగర్భ జలాలు అడుగంటడంతో చేర్యాల, జనగామ ప్రాంతంలో రైతుల్లో వలసలు పెరిగాయన్నారు. తన హయాంలోనే దేవాదుల ప్రాజెక్టు మంజూరు చేయించానని, తద్వారా ఈ ప్రాంతంలో గోదావరి జలాలు సరఫరా అవుతున్నాయన్నారు. రైతుల సాగునీటి కోసం తాను పూజిస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తపస్ పెల్లి వద్ద జలాలను దొంగిలించకపోయారని ఆరోపించారు. రైతుబంధు పేరుట రైతులకు డబ్బులు ఇచ్చి మద్యం విక్రయాలను విపరీతంగా పెంచారని విమర్శించారు. 2015లో కేటీఆర్ జనగామలో నిర్వహించిన సభలు జనగామలో ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్‌పేరుతో పరిశ్రమ నేర్పుతున్నామని పగల్బాలు పలికారన్నారు. కానీ అది ఆచరణకు నోచుకోలేదు అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో 500 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి యువతకు 10వేల మందికి ఉపాధి కల్పించేందుకు కృషి జరుగుతుందన్నారు. త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు పనులను ప్రారంభిస్తారని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్య అభివృద్ధికి నోసుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ వసతి గృహాలకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకువిద్యను అందిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు భూములను కబ్జా చేయడానికి సమయం సరిపోయిందన్నారు. చిత్తశుద్ధి లేదన్నారు. దొంగతనంగా డబ్బు సంపాదించేందుకే వారి పదవీకాలం అంతా సరిపోయిందని విమర్శించారు. జనగామ ఎస్టీ బాల రెసిడెన్షియల్ వసతి గహంలో ఒకే రూములు క్లాస్ రూమ్ బెడ్ రూమ్ ట్రైనింగ్ హాల్‌గా ఉపయోగిస్తూ ఉండడంతో వారు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టడానికి తాగునీరు అందించే చిటకూడు రిజర్వాయర్లు త్వరలో పూర్తి పూడిక తీయించి ప్రజలకు పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి రూ.1.45 కోట్లు సిసి రోడ్లకు, ఎస్సీ కమిటీ భవనానికి రూ.30 లక్షల విచించినట్లు తెలిపారు. అభివృద్ధి నోచుకోని ఇందిరమ్మ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులను మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. ఆర్ గ్యారంటీ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్. క్షురాలు బడికే ఇందిర, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు నర్సింగారావు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మండలాధ్యక్షుడు గంగం నరసింహ రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, చిటకోడుర్ ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, మేడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ వితరణ

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని కునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులలో ఎన్ఎంఎంఎస్ ప్రిపేర్ అవుతున్న 15 మంది విద్యార్థులకు పాఠశాల గోల్డెన్ జూబ్లీ కమిటీ సభ్యులు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ అందజేశారు. కూనూరు ఉన్నత పాఠశాల ప్రారంభించి 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ కమిటీగా ఏర్పడి , ఇకనుండి పాఠశాలలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు పెద్ద మొత్తంలో డబ్బులను సేకరించి ఆ నిధి నుండి విద్యార్థులకు, పాఠశాలకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌ఎం పర్వేజ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎన్ఎంఎంఎస్ లో విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు. స్టడీ మెటీరియల్ అందజేసిన గోల్డెన్ జూబ్లీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

నర్మెట్టలో తిరంగా ర్యాలీ

నవతెలంగాణ-నర్మెట్ట

మండల కేంద్రంలో బీజేవైయం మండల అధ్యక్షులు బొల్లం అవినాష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలం కేంద్రంలో హర్ ఘర్ తీరంగా యాత్ర లోభాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ పిలుపులో భాగంగా నర్మెట్ట హైస్కూల్ నుండి చౌరస్తా వరకు కళాశాల విద్యార్థిని , విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారవత్ రాజు నాయక్, సొక్కమ్ అనిల్, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజు, సిద్ధులు, కొమురెల్లి, యాదగిరి, మోహన్ భాషా, మురళి, రాజు,ప్రభాకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

హనుమకొండ నందు మంగళవారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గండి మంగమ్మ యాదగిరి చొరవతో చెక్కులను అందించడం జరిగింది. చెక్కులు అందుకున్న వారిలో కొండబోయిన మల్లేష్ రూ.27వేలు, జిడికల్ రంగు వెంకన్న రూ.55,500లు, నవాబుపేటకు చెందిన గోసంగి సాయికుమార్ రూ.9వేలు, గుమ్మడవెల్లి మెడ లక్ష్మయ్య కు రూ.60వేలతో మొత్తం రూ.1,51,000ల చెక్కులు పంపిణీ చేశారు.

ఎమ్మార్పీఎస్ ర్యాలీకి తరలిన నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో మందకష్ణ మాదిగ ఢిల్లీ పర్యటన ముగించుకొని తెలుగు గడ్డమీద అడుగుపెడుతున్న సందర్భంగా ఘన స్వాగతం పలకడానికి బచ్చన్నపేట మండలం నుండి భారీగా ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్లారు. 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చిన విజయ వీరుడికి యావత్ మాదిగ సమాజం మొత్తం రుణపడి ఉంటుందని ఎమ్మెల్సీ సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల్ రాజు మాది గ, ఎంఎస్పి మండల ఇన్చార్జ్ పాకాల కుమార, స్వామిమాదిగ, సీనియర్ నాయకులు నల్ల అంజయ్య మాదిగ, వేచిరిని వెంకటేష్ మాదిగ, బందా రం చిరంజీవి మాదిగ, కొల్లూరి రవిమాదిగ,అల్వాల శ్రీకాంత్ మాదిగ, ఎర్రోళ్ల రాజు మాదిగ, గంధ మల్ల ఇస్తారి, చెల్లాపురం శ్రీకాంత్ మాదిగ,జంగిటి నరేష్ మాదిగ,రాగి చెట్టు కిషన్ మాదిగ, అల్వాల అజయ్ మాదిగ, కర్రె శ్రీనివాస్ మాదిగ, రాగి చెట్టు కిషన్ మాదిగ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినీల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థినిల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గల గురుకుల పాఠశాలలో చదివే మైనర్ బాలిక పట్ల క్యాటరింగ్ వర్కర్ వేధింపులకు పాల్పడటాన్ని ఖండించారు. సుమారుగా 700 మంది విద్యార్థినిలు గురుకుల పాఠశాలలో దూర ప్రాంతాల నుండి వచ్చి చదువుకుంటారని, క్యాటరింగ్ కాంట్రాక్టర్ తప్పిదాల వల్ల ఇష్టానుసారం వర్కర్లను ఏర్పాటు చేసుకోవడంతో వేధింపులకు దారితీస్తాయని తెలిపారు. దీంతో విద్యాసంస్థలకే చెడు పేరు వస్తుందని అన్నారు. మైనర్ బాలిక పట్ల వేధింపులకు పాల్పడిన కాంట్రాక్టర్ వర్కర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల్లో అధికారుల నిర్లక్ష్యం వల్లనే సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. 8 మంది క్యాటరింగ్ కార్మికులు భోజన తయారీతో పాటు భోజన సమయంలో ఉండాల్సి ఉండగా సరిపడా కార్మికులు లేకపోవడంతో విద్యార్థినిలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

మెనూ ప్రకారం సరైన ఆహారం అందడం లేదని విద్యార్థులు తెలిపారని వివరించారు. గురుకులాల్లో తీరు మారకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కారుబోతుల వేణు, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ధారావత్ యాకూబ్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుగ్గిళ్ళ యాకయ్య సొసైటీ మాజీ చైర్మన్ కటారి పాప రావు, నాయకులు గూడ రాఘవులు, జమీలాల్ నాయక్,వంగ సైదులు, కమ్మగాని వెంకటేష్, నారగోని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు తక్షణమే వైద్యసేవలందించాలి

పీవోడబ్ల్యు, పీవైఎల్

ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ధర్నా, వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-బయ్యారం:



విషజ్వరాలతో బాధపడుతున్న ప్రజలకు తక్షణమే వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట పీవోడబ్ల్యు, పీవైఎల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, డాక్టర్‌కు సమస్యలతో కూడిన మెమొరాండం అందజేశారు.. ఈ ధర్నాను ఉద్దేశించి పీవోడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు వీరభద్రం మాట్లాడుతూ మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమని, వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా మండలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు తీవ్రమయ్యాయని పేర్కొన్నారు. మండలంలో ప్రతి ఇంట్లో ఇద్దరు ముగ్గురు జ్వరాలతో మూలుగుతూ మంచంలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స కోసం వస్తే సరైన సౌకర్యాలు అందుబాటులో లేక ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్తే అక్కడ లక్షల రూపాయల దోపిడీ కొనసాగుతుందని వారు తీవ్రంగా విమర్శించారు. ప్రైవేటు వైద్యశాలలో అధిక ఫీజుల దోపిడిని ప్రభుత్వ అధికారులు అరికట్టాలన్నారు. పీహెచ్‌సీ సెంటర్లలో ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకపోవడంతో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి గిరిజన పేద ప్రజలు వైద్యం అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలలో దోమల నివారణ చర్యలు లేవని, అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే ఏజెన్సీ గ్రామాలలో వైద్య క్యాంపులు నిర్వహించాలని, ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల టెస్టులు, మందులు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, బావులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, రామగిరి భిక్షం, మహిళా సంఘం నాయకులు తుడుం అనురాధ, జినక రేణుక, నేతకాని రాకేష్, కొదుమూరి నాగేశ్వరరావు, శేషు, దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాము గౌడ్ నియామకం

నవతెలంగాణ-గార్ల:



మండల కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండా రాము గౌడ్‌ను నియమించినట్లు అపార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె.భరత్ చంద్రా రెడ్డి రాముగౌడ్ కు నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రాము గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ లోనే వివిధ స్థాయిలలో పని చేస్తూ వస్తున్న నాకు వర్కింగ్ ప్రెస్ డెంట్ గా నియమించడానికి కృషి చేసిన ఎంపి బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.అన్ని స్థాయిలలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేజావత్ రుపాబాయి, సీనియర్ నాయకులు చిలక బాబులు ఉన్నారు.

రూ.6 లక్షలతో ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధి

గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా

కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు బుడిగే సతీష్‌గౌడ్

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ముత్యాలమ్మ గుడి మరమ్మత్తులకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు బుడిగే సతీష్ గౌడ్ రూ.6 లక్షల రూపాయలతో గుడి మరమ్మత్తు చేయించి ఉదారతను చాటుకున్నాడు. బ్రాహ్మణపల్లి గ్రామంలో 20 సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధి లో ముత్యాలమ్మ ఆలయం చుట్టూ కాంపౌండ్, ఆలయ ప్రాంగణంలో ఫ్లోరింగ్ బండలు, ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది, దేవతల యొక్క చిత్రాలను ఏర్పాటు చేశారు. శ్రావణ మాసంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే గ్రామదేవత అయినటువంటి ముత్యాలమ్మ బోనాలను మహిళా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు సతీష్ గౌడ్‌ను అభినందించారు గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని సతీష్ గౌడ్ తెలిపారు నేడు జరగనున్న ముత్యాలమ్మ పండుగలో గ్రామస్తులంతా పాల్గొని విజయవంతం చేయాలని సతీష్ కోరారు.

ఉపాధ్యాయ ఉద్యమాల దిక్సూచి యూటీఎఫ్

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉపాధ్యాయ ఉద్యమాలకు దిక్సూచి యూటీఎఫ్ అనిటిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి అన్నారు.యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు, ఎస్టిఎఫ్ఐ 25 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమ పతాకావిష్కరణ కార్యక్రమం మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టిఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు బి.కష్ణమూర్తి, యూటీఎఫ్ పతాకాన్ని ఎస్ మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా, అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలుగా అన్ని కేడర్లను, అన్ని మేనేజ్‌మెంట్లను కలుపుతూ ఏర్పడిన సంఘం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అన్నారు. యాభై ఏండ్లుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో, హక్కులు సాధించుకోవడంలో, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణలో అలుపులేని పోరాటాలు చేస్తున్న సంఘం యూటీఎఫ్ అన్నారు. జాతీయ స్థాయిలో విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న సంఘం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.హరినాయక్, మహబూబాబాద్ కురవి మండల బాధ్యులు జి.సంజీవ, కె.శ్రీనివాస్, ఎం.ప్రవీణ్‌కుమార్, కె.రాజశేఖర్, ఉపాధ్యాయులు యు.సురేష్, రాంజీ, మైసయ్య, ప్రేమ్‌కుమార్, బాలరాజు, వీరభద్రం, ప్రభాకర్, ప్రసాద్, బాబు, రాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-గంగారం

గంగారం మండల కేంద్రంలోనీ పందెం గ్రామానికి చెందిన ,గుమ్మడి రవి, సిద్దబోయిన కళ్యాణ్ లు తన సొంత పనుల మీద మండల కేంద్రానికి వచ్చి వెళ్తుండగా గంగారాం ఎల్లందు రహదారిపై అదుపు తప్పి పడిపోవడం తో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి గంగారాం నుండి విధులు ముగించుకొని వెళ్తున్న అటవీశాఖ అధికారి రాందాస్ నాయక్ గమనించి తీవ్రగాయలైన వారిని వెంటనే తన వాహనంపై ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చి 108 లో మెరుగైన వైద్యం కోసం నర్సంపేట పీహెచ్‌సీకి తరలించారు మానవత్వం చాటుకున్న రాందాస్ నాయక్‌ను అటవీ శాఖ సెక్షన్ అధికారిని పలువురు అభినందించారు.

రైతుల పై అడవి పంది బీభత్సం

నవతెలంగాణ-కొత్తగూడ



మండలంలో ని ఓటాయి గ్రామం చిన్నతండాలో రైతులపై అడవి పంది దాడి చేసింది. ఈఘటనలోతండాకు చెందిన భానోత్ లచ్చు భార్య కౌసల్య వారు పొలంలో మందు కొటుతుండగా ఒకేసారి అడివి పంది దాడి చేయడంతో తీవ్ర గాయాలు కాగా తప్పించుకోవడం కోసం పరుగులు తీసినా వెంబడించి దాడి చేయడంతో ఇద్దరికి కుడిచేతులకు తీవ్ర గాయాలయ్యాయి.

వయనాడు వరద బాధితులకు ఆర్థిక సాయం అందించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తొర్రూరు



కేరళ వయనాడు వరద బాధితుల సహాయర్థం సీపీఐ(ఎం) తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానికంగా విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ. యాకుబ్ మాట్లాడుతూ, కేరళ రాష్ట్రం వాయినాడ్ జిల్లాలో భారీ వర్షాలు పడి ప్రకృతి బీభత్సం వల్ల కొండ చర్యలు విరిగి ఇప్పటివరకు 400 పై చిలుకు ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది ఇండ్లు భూమిలో కలిసి పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణనష్టం, ఆస్తి నష్టం తో తీవ్ర బాధల్లో ఉన్నారన్నారు. వయనాడు ప్రజలకు కేరళ సీపీఐ(ఎం) ప్రభుత్వం చర్యలు ముమ్మరంగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం గొప్పతనమన్నారు. సీపీఐ(ఎం) పార్టీ చేస్తున్న విరాళాల సేకరణకు వ్యాపా రులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు వచ్చి విరాళాలు అందజే యాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీను, నాయకులు ఉమ్మగాని యాకయ్య, కొత్త వెంకట్‌రెడ్డి,రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, దర్గయ్య, సాంబయ్య, సాయి మల్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత



రూ.28.43 కోట్లతో నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత నిస్తుందని, తాగునీటి వనరులకు ఎన్ని నిధులైనా కేటాయిస్తామని ఎంపీ పోరిక బలరాంనాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమృత్ 2.0లో భాగంగా మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలకు రూ.28.43 కోట్లతో నీటి సరఫరా పథకానికి ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావులు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి, మున్సిపాల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.



పేదింటి ఆడబిడ్డలకు చేయూత కళ్యాణ లక్ష్మి కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం చేయుతగా నిలుస్తుందని ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌లు అన్నారు మంగళవారం మహబూబాబాద్ లో కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి పథకం పేద దళిత గిరిజన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కళ్యాణ లక్ష్మి పథకాన్ని మరింత మెరుగ్గా నిర్వహిస్తామని, సకాలంలో చెక్కులు అందించడానికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన 13 మందికి రూ.కోటి మూడు లక్షల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్

నవతెలంగాణ- దంతాలపల్లి



అక్టోబర్, నవంబర్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల నుంచి మండల యువజన కాంగ్రెస్ ఎలక్షన్ విత్ ఐవైసీ యాప్‌లో దంతాలపల్లి మండలం నుంచి రెండువేలకు తగ్గకుండా సభ్యత్వాలు నమోదు చేయించిన వారికే గుర్తింపు ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీ అసత్య ఆరోపణలను తిప్పి కొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్షేత్రస్థాయిలో సమన్వయం, ప్రజల ఆధారాభిమానాలు నిలబెట్టుకోవడానికి చేయవలసిన పనులు, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పార్టీ నేతలు వ్యవహరించాలని కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ప్రజలు మరింత అవగతం చేసుకునేలా సుపరిపాలన అందించాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోతు బట్టు నాయక్, జిల్లా సంయుక్త ప్రధాన కార్యదర్శి సాధు లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తొండ చిన్న రాములు, బాలాజీ, కారుపోతుల అనిల్, పార్టీ కార్యకర్తలతో తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



ప్రభుత్వ ఆస్పత్రి, ఏకలవ్య స్కూల్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-బయ్యారం:

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంగళవారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని నామాలపాడు ఏకలవ్య హైస్కూల్ (హాస్టల్) తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, కిచెన్, క్లాస్ రూమ్స్, గ్రౌండ్ లను చూసి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సౌకర్యాలు కల్పించాలని, రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. గంధంపల్లి, బయ్యారం, ఇరుసులపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలలో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తెలుపుతూ మాత్రలు అందించాలని సూచించారు. ఫైలేరియా (ఏండిఏ) బోధకాలు నివారణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాలని పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం నిర్వహించుటకు సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది హాజరు వివరాలు, మందుల స్టాక్ వివరాలను, ఓపి, ఐపి రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ, ఎంపీడీవో దైవదినం, ఆర్‌సీఓ హరిసింగ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సాగర్, కళావతి, రజిత, పవన్ సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో విజృంభిస్తున్న విష జ్వరాలు..!

జ్వరాల బారిన గిరిజన గ్రామ ప్రజలు

చోద్యం చూస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ-బయ్యారం:



మండల పరిధిలోని ఏజెన్సీ గిరిజన గ్రామ ప్రజలు జ్వరాల బారిన పడి తీవ్ర అనారోగ్య పాలై వైద్యం కోసం ఎదురుచూస్తున్నారు. ఏజెన్సీలో విజృంభిస్తున్న విష జ్వరాలకు గిరిజన గ్రామాలు వణికి పోతున్నాయి. మండల పరిధిలోని సంగ్యాతండా, ఉప్పలపాడు, కస్తూరి నగరం, కంబాలపల్లి, లింగగిరి, కొత్తగుడెం, మిర్యాలపేంట, తిమ్మాపురం, పందిపంపుల గిరిజన గ్రామాల ప్రజలు జ్వరాల బారిన పడి తీవ్ర అనార్యోగంతో బాధ పడుతున్నారు. మేజర్‌గా మండల కేంద్రం, సంగ్యాతండా, కస్తూరి నగరంలో ఇంటికి ఇద్దరు, ముగ్గురు చొప్పున జ్వరాల బారిన పడి తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్నారు. జ్వరాలు తగ్గకపోవడంతో సమీపంలోని మహబూబాబాద్, ఖమ్మం ఏరియా ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు క్యూ కట్టారు. దీనికి తోడు గిరిజన గ్రామాల్లో తిగిరే ఆర్ఎంపిలు ఇదే అదునుగా భావించి గిరిజన గ్రామ ప్రజలను దోచుకుంటున్నారు.. ఒక సలైన్ ఎక్కించి, రెండు, మూడు గోలీలు ఇచ్చి రూ.500 వందల నుంచి రూ.1500 వరకు చికిత్సకు వసూలు చేస్తున్నారు. గ్రామాలలో పారిశధ్య పనులు లోపించి దోమల ప్రభావం తీవ్రంగా నెలకొంది. దీంతో గిరిజన గ్రామాల ప్రజలు జ్వరాలతో మంచానపడ్డారు. వీరి గ్రామాలలో పారిశుద్యం తాండవిస్తుంది. గ్రామాలలో క్లోరినేషన్ అంతంతమాత్రమే. వైద్య సిబ్బంది ఏజెన్సీ గ్రామాలలో వైద్యం క్యాంపులు వేళ్లే సమయాలు చాలా అరుదు. ఒక వేళ చాలా కాలం తర్వాత వెళ్లినా గ్రామస్తులు ఉన్న సమయంలో వీరు వేళ్ళకపోవడం జరుగుతుంది. ఇలా ఎవరిది తప్పయినా ఆ గ్రామాలలో వ్యాదులకు గురయ్యేది మాత్రం గిరిజనులే. 104 సిబ్బంది గ్రామాలలో తిరుగుతూ ఉన్నా చుట్టం చూపుగానే ఉంటుంది. ప్రజలకు వచ్చే జబ్బులకు వీరి వద్ద మందులు సరిగా లేకపోవడం కూడా ఈ జబ్బులకు కారణం, అన్నింటికి ఒక తెల్ల గోళి ఇస్తారు. సీజన్ మొదలయిన దగ్గర నుంచి దోమలు అధికంగా ఉండటంతో వీరు వాటి బారిన పడి జ్వరాలు, చికెన్ గునియా, మలేరియా, టైపాయిడ్, డెంగ్యూ వంటి విష జ్వరాల భారిన పడుతున్నారు. ఈ గిరిజన గ్రామములో సరియైన వైద్య సదుపాయం లేకపోవడం, ప్రభుత్వం ఏర్పచిన ఏఎన్ఎంలు వారి విధుల పట్ల నిర్లక్ష్యత చూపుతూ అరొకర విధులు నిర్వహించడం జరుగుతుంది. అందుకని గిరిజన ప్రజలు ఆర్ఎంపీ డాక్టర్‌ను ఆశ్రయించడం జరుగుతుంది. ఇలా ఆ గ్రామంలో జ్వరాన భారీన పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. దీనికి తోడు సబ్ సెంటర్‌లలో ఎఎన్ఎంలు స్థానికంగా ఉండకపోవడం వల్ల కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎఎన్ఎం భవనాలు అన్ని వసతులతో ఉన్నా ఎఎన్ఎంలు స్థానికంగా ఉండకుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సర్వేల సమయంలో మాత్రమే ఎఎన్ఎం కనిపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని సెంటర్‌లలో ఎఎన్ఎంలు లేక మందులు ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా పోవడంతో రెండో ఎఎన్ఎంలే దిక్కుగా కనిపిస్తున్నారు. ఎఎన్ఎంలు కేవలం పిల్లలకు టీకాలు వేయడానికి పరిమితమవుతున్నారు.

లోపించిన పారిశుద్ధ్య పనులు..



మండల కేంద్రంతో పాటూ, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీలలో పారిశుద్ధ్య పనులు లోపించి, ప్రజలు విష జ్వరాల బారిన పడి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ చుట్టూ ఉన్న డ్రైనేజీలో మురికి నీరు నీల్వ ఉండి, చెత్తా చెదారంతో దర్శనమిస్తున్నాయి. గ్రామ పంచాయితీ సిబ్బంది తూతూ మంత్రంగా పనులు చేసుకుంటూ చేతులు దులుపుకుంట్టున్నారు. గ్రామ పంచాయితీ సెక్రటరీలు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పారిశుద్ధ్య పనులు లోపించడంతో ప్రజలు విష జ్వరాల భారిన పడుతున్నారని, పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని వైద్యాధికారులు చెబుతున్నారు.

వైద్య క్యాంపులు నిర్వహిస్తున్నాం: డాక్టర్ సాగర్



ఏజేన్సి గ్రామాలలో వైద్య క్యాంపులు నిర్వహిస్తున్నామని బయ్యారం వైద్యాధికారి డాక్టర్ సాగర్ తెలిపారు. ఏజెన్సిలో జ్వరాల పడిన గిరిజన ప్రజల బ్లెడ్ షాంపిల్స్ తీసుకుంటున్నామని, వైద్య పరిక్షలకు పంప్పించామన్నారు. గిరిజన ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగహన కల్పిస్తున్నాం. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలి.

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ హరే రామ హరే కృష్ణ పౌండేషన్‌కు ఇచ్చే ప్రతిపాదనను విరమించాలి: సీఐటీయూ

నవతెలంగాణ-డోర్నకల్/గార్ల:



రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ పౌండేషన్‌కు ఇచ్చే ప్రతిపాదనను విరమించు కోవాలని డోర్నకల్ మండల సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం విద్యా శాఖ కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించారు. ఈసందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సకాలంలో బిల్లులు రాకపోయినా మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి పిల్లలకు భోజనం వండిపెడుతున్నారని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు రూ.పది వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు ఉపేందర్, లక్ష్మీ, సరోజ, సునీత, మల్లమ్మ, అచ్చమ్మ తదితరులు ఉన్నారు.

రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్



బ్యాంకులలో రూ.రెండు లక్షల లోపు రుణం తీసుకున్న ప్రతి రైతుకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని సీపీఐ(ఎం) సిరోలు గ్రామా కార్యదర్శి తగరం తిరుపతి డిమాండ్ చేశారు మంగళవారం మహబూబాబాద్‌లో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ మండల వ్యవసాయ అధికారులకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రేషన్ కార్డు లింక్ పెట్టడం వలన నిజమైన రైతులు నష్టపోతున్నారన్నారు ఈకార్యక్రమంలో రైతులు తేజవత్ ధంజ్యనాయక్, రాంకోటి, రవి, అంజయ్య, ఎర్రబాటి మాల్సూర్, భద్రునాక్, అట్టూరి ఇస్తారి లు పాల్గొన్నారు.

రైతుల గోడు అధికారులకు పట్టదా..?

రుణమాఫీ రాలేదని కార్యాలయం వద్ద రైతుల పడిగాపులు

నవతెలంగాణ -మరిపెడ



మా రైతుల గోడు అధికారులకు పట్టదా అని పలు గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన చెందుతున్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద పడిగాపులు కాశారు. అధికారులు అందుబాటులో లేనందుకు రైతులు నిరసన తెలిపారు. అబ్బాయిపాలెం (పత్తి కుంటతండా) మున్సిపాలిటీ పరిధిలోని బక్క రూప్లాతండ, ఆర్లగడ్డ తండా, దంటకుంట తండా గ్రామాలకు చెందిన రైతులు ఆందోళన చేశారు. ఈసందర్భంగా రైతు జాటోత్ రవి మాట్లాడుతూ నేను ఎస్‌బీఐలో లక్ష రూపాయల లోను తీసుకున్నానని , ఎకరం 35 గుంటల భూమి ఉందని, రైతు రుణమాఫీ లిస్టులో నా పేరు లేదని వివరాలు తెలుసుకుందామని గత రెండు రోజుల నుండి వ్యవసాయ శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు ఆయన తెలిపారు. లూనావత్ తిరుపతినాయక్ మాట్లాడుతూ నాకు రెండు ఎకరాల 25 గుంటలో వ్యవసాయ భూమి ఉందని నేను ఎస్‌బీఐలో లో 90 వేల రూపాయలు లోన్ తీసుకోగా నా రుణం మాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దంతకుంట తండకు చెందిన బానోత్ పాండు నాయక్ మాట్లాడుతూ రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని ఎస్‌బీఐలో లక్ష రూపాయల రుణం తీసుకోగా నాకు రుణమాఫీ లిస్టులో పేరు రాలేదని వాపోయారు. ఆఫీసులో అడగాలంటే అటెండర్ తప్ప ఎవరూ లేరని తెలిపారు. బక్క చిక్కిన రైతుల గోడు ఎవరు పట్టించుకోవాలని వారు ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తున్నారు. రైతుల ఆందోళన పై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారికి "నవ తెలంగాణ" వివరణ కోరగా గిరిపురం లో రైతు వేదికలో టెల్లి కాన్ఫరెన్స్ లో ఉన్నట్లు వివరణ ఇచ్చారు.

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి: కేజీకేఎస్

నవతెలంగాణ-మహబూబాబాద్



కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోసం అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షులు ఎమగాని వెంకన్న అన్నారు. ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర. మహబూబాబాద్ జిల్లా సిరోలు మండల కేంద్రంలో మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం గునిగంటి మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యమగాని వెంకన్న హాజరైనారు . అనంతరం మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ , ఆగస్టు 2 న బొలగాని పుల్లయ్య 36 వ వర్ధంతి నుండి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతి సంవత్సరం లాగానే అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా విన్నవిస్తామన్నారు. ఈనెల 18వ తేదీన మహబూబాబాద్ లో పాపన్న జయంతి ఉత్సవ సందర్భంగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ ఉంటుందన్నారు .ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ళ యాకన్న, మండల గౌరవ అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి మల్ల శ్రీనివాస్, మండల పోగుల వెంకన్న, పోగుల గోవర్ధన్, ఉపాధ్యక్షుడు బట్టు వెంకన్న, సిరోలు సొసైటీ అధ్యక్షులు గౌని వెంకన్న, ఆంజనేయులు, పోగుల సీతారాములు, వాసుదేవ్, అనంతుల రాజు, గౌని మధు, రమేష్, సత్యం, నాగయ్య నాగరాజు, గోపయ్య, ధర్మయ్యలు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా సాయికుమార్ నియామకం..

నవతెలంగాణ-కొత్తగూడ



మండలం సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా పోగులపల్లి గ్రామానికి చెందిన సిరబోయిన సాయికుమార్‌ను తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజసారయ్య, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చల్లనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ రూప్ సింగ్‌ల ఆధ్వర్యంలో సోషల్ మీడియా బాధ్యతలు అప్పగించారు. ఈకార్యక్రమంలో పొగుళ్ళపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు డేగల భద్రయ్య, కొత్తగూడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి కుమార్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జ నవీన్, మెరుగు ఐలయ్య, గుంటుక శ్రీనివాస్, నరసయ్య, యాకయ్య, వార్డ్ మెంబర్ సునావత్ వీరన్న, రవీందర్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

చెరువులతో భవిష్యత్ తరాలకు ప్రయోజనం

లక్ష్మీదేవిపేటలో ఘనంగా అమత్ మహోత్సవ్ వేడుకలు



నవతెలంగాణ-ములుగు

అమత్ సరోవర్ చెరువుల అభివద్ధి వల్ల భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరమని ఉపాధి హామీ పథకం ఈసీ జనగాం సురేష్ అన్నారు. మంగళవారం అమత్ సరోవర్ వేడుకల్లో భాగంగా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మిదేవి పేట గ్రామం కోయ కుంట వద్ద నీటి వినియోగం, రక్షణ పై విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అమత్ సరోవర్ పథకం లో ఈనెల 12నుంచి 15 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీలో భాగంగా చెరువును అభివద్ధి చేయడంతో పాటు చెరువు చుట్టూ ఆహ్లాదకర వాతావరణం కల్పించనుందన్నారు. చెరువుగట్లపై నీడనిచ్చే మొక్కలను పెంచాలన్నారు. అనంతరం విద్యార్థులు నత్యంతో అలరించారు .వారికి బహుమతులు అందించారు.కార్యక్రమం లో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు పోరిక సురేష్, కోరే కుమారస్వామి, అమరావతి విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు వీరగాని రాజయ్య, ఉపాధ్యాయులు మూల రాజయ్య, కిరణ్, అఖిల, కారోబార్ గోస్కుల లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్లు కేతిరి రాధిక, నల్లబెల్లి భాస్కర్, పోలోజు రామాచారీ, రైతులు సంపత్ రెడ్డి, కేతిరి బిక్షపతి, మునిగాల రామకృష్ణ, పాలకుర్తి జ్యోతి, చిలుక కొమురయ్య, విద్యార్థులు గాజవేన అఖిల, ఉప్పుల కావ్య, పైడిపెల్లి రమ్య, , బానోత్ ధరణి, భూక్యా అంజలి తదితరులు పాల్గొన్నారు.

బెస్తగూడెంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల బె స్తగూడెంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చుంచు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున తెలిపారు.ఈ వైద్య శిబిరంలో 47 మందిని పరీక్షించగా ఆరుగురు జ్వర పీడితులను గుర్తించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు పేర్కొంది. మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు కాలేదని పేర్కొన్నారు. అవసరం ఉన్న రోగుల నుండి రక్త నమూనాలను సేకరించి రక్త పరీక్షలు జరిపినట్లు తెలిపారు. అనంతరం గ్రా మంలో పర్యటించి ఇండ్లు పరిసరాల చుట్టూ ఉన్న చెత్తను తొలగించు కోవాలని, మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీ టిని తాగాలని వేరే ఆహారాన్ని తీసుకోవాలని సూచించినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి సారమ్మ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నిబంధనల పేరుతో ప్రభుత్వం మోసం

నవతెలంగాణ-గోవిందరావుపేట



రుణమాఫీ విషయంలో అమలు చేయడం చేతకాక నిబంధనల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బుసాపూర్ గ్రామంలో బీజేపీకిసాన్ మోర్చా ములుగు జిల్లా అధ్యక్షుడు లోడే శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన బీజేపీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో 'ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు' అనే నినాదంతో రైతు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సీతారాంనాయక్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పాల్గొని రైతుల సమస్యలపై ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు, రైతులకు మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిందని, అనతి కాలంలో రైతులను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు.

రైతులకు రూ.2 లక్షల వరకు బేషరతుగా రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులందరికీ చేయకుండా నిబంధనల పేరుతో చాలామంది రైతులను దగా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోసపూరిత విధానాలు వదిలేసి పంట రుణం తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రాచారి, నరేష్, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా కిసాన్ మోర్చా ఇన్చార్జ్ పెద్ది మహేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు జినుకుల కృష్ణకర్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు జాడి రామరాజనేత, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు గ్లాసుల పంపిణీ

నవతెలంగాణ-ఖానాపురం



అశోక్ నగర్‌లోని ప్రైమరీ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు వితరణ చేసినట్లు ఆ ఫౌండేషన్ అధ్యక్షులు రామకృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో అశోక్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల చదువుకొని విద్యను పూర్తి చేసుకుని ఉన్నత స్థానంలో స్థిరపడ్డ కొందరు పూర్వ విద్యార్థులు హెల్పింగ్ హార్ట్స్ అనే పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చేయూతనిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ ద్వారా గ్రామ సమస్యలు, పేద ప్రజలకు ఆర్థికసాయం, విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, బలకుమార్, హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీదేవి, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ నరసిం హులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-సంగెం



మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన మేకల సత్యం ముదిరాజ్ ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మతి చెందారు. విషయం తెలుసుకున్న మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు బాధిత కుటుంబానికి 50కేజీల బియ్యం సోమవారం రాత్రి మతుడి భార్య మేకల స్వప్న, కుమారులు పవన్, నాగేంద్ర లకు మెపా ఆధ్వర్యంలో అందించారు. అనంతరం సత్యం పిల్లల విద్యా అవసరాల నిమిత్తం భవిష్యత్‌లో మెపా ఎల్లవేళలా సహకారం అందిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు రావు ల రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి శ్యామ్, రావుల ఎల్లయ్య, సొసైటీ చైర్మెన్ కేశ బోయిన యాదగిరి, కార్యదర్శి చెక్క సాంబమూర్తి, సభ్యులు రాజు, పెసర జీవన్, మహేందర్, రావుల నాగరాజు,చెక్క రాజేష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ములుగు

మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన పెండేలా రవి గత కొద్ది రోజులుగా డెంగ్యూ జ్వరంతో ఇబ్బంది పడుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు బాధిత కుటుంబాన్ని పరుమర్శించారు. రవి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్, ప్రదీప్‌రావు, మోహన్, గద్దమీది భాస్కర్, చిట్టిబాబు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా బీఆర్ఎస్ : కాకులమర్రి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు లకావత్ నరసింహా ఆధ్వర్యంలోబీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, జిల్లా సీనియర్ నాయకులు పోరిక గోవింద్‌నాయక్ పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌బాబు గోవింద్‌నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, వారికి ఏ కష్టం వచ్చినా భరోసాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెలిశాల స్వరూప, పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, ఉట్ల పృథ్వీరాజ్, లకావత్ చందులాల్, హనుమంతరావు, సాంబయ్య, రవీందర్రావు, ఎండీ బాబర్, అక్కినపల్లి రమేష్, పసర అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి, బూరెటి మధు, ఉట్లమోహన్, ఫక్రుద్దీన్,బొల్లం ప్రసాద్, ఇంద్రారెడ్డి, పురుషోత్తంచారి, కేకృష్ణ, పాల్గొన్నారు.

ఇంటర్ కళాశాలలను తనిఖీ చేసిన డీఐఈవో



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్రీధర్ సుమన్ పలు కళాశాలలు తనిఖీ చేశారు. సోమవారం డీఐఈఓగా బాధ్యతలు స్వీకరించిన పిమ్మట ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల తనిఖీ చేపట్టారు. మంగళవారం ఖిలావరంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పర్వతగిరిలోని ఆర్డీఎఫ్ స్వచ్ఛంద సంస్థచే నడుపబడుతున్న రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించారు. కళాశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ కు గాను సిద్ధపరచాలని, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచడానికి కృషి చేయాలని సూచించారు. తనిఖీలో భాగంగా కళాశాల టైం టేబుల్, విద్యార్థుల ఫలితాలు, అటెండెన్స్, రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీలో ఖిలా వరంగల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-ములుగు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే సంఘం ఎస్టీయు అని ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్,ఏళ్ళ మధుసూదన్ అన్నారు. ములుగు మండలంలోని పాఠశాలలో స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయు)సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని జాకారం, అబ్బాపూర్, భూపాల్ నగర్, కోయగూడెం, రాంనగర్ తండా, గుర్తురూ తండా, బివిఎన్ తండా, కొడిశలకుంట, మాన్‌సింగ్ తండా శ్రీనగర్, మహ్మద్‌గౌస్‌పల్లి పాఠశాలలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టియు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తూ విద్యా ప్రగతికి తోడ్పడుతూ అనునిత్యం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కార దిశలో ముందుంటున్న ఏకైక సంఘం ఎస్టీయు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు మహ్మద్ హమీద్, జి ల్లా కా



ర్యవర్గ సభ్యులు అజ్మీర దశరథ్, మండల కార్యవర్గ సభ్యులు దేగల రమేష్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు, రాజయ్య, శ్రీనివాస్ ఉపాధ్యాయులు అగయ్య, అరుణ, ప్రభాకర్, సురేష్, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

తపాలా బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



తపాలా బీమా పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ సుచందర్ తెలిపారు. పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామపంచాయతీ కార్యాలయంలో తపాలా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను స్థానిక పోస్టుమాస్టర్ బాల్లె రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సుచందర్ హాజరై తపాలా శాఖ ద్వారా అందించే సుకన్య, తపాలా బీమా, సుకన్య సమృద్ధి యోజన, చిన్న మొత్తాల పొదుపులు తదితర సేవల గురించి అవగాహన కల్పించారు. అనంతరం జాతీయ జెండాల విక్రయాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవుడు, పోస్టల్ సిబ్బంది మౌలానా, నసీర్, రాజు, భగీరథరెడ్డి, రమణ, వేణు, రవి, మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్,నాయకులు సంపెల్లి పరమేశ్వర్ రావు, కొమురయ్య, రమేష్, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణపై కళాజాత



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ నగర వ్యాప్తంగా 66డివిజనల్‌లో వర్షా కాలం నేపథ్యంలో సీజన్ వ్యాధుల నియంత్రణపై స్పందన జానపద కళా రంజని వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తెలిపారు.ఈ సందర్భంగా బల్దియా పరిధి 15,16 డివిజన్లలోని మొగిలిచర్ల, గొర్రెకుంట, ధర్మారం వార్డు ఆఫీసు ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులపై ఆట, పాట కార్యక్రమాలను నిర్వహించారు. ద్వారా డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా వంటి వ్యాధులపై స్థానికులకు చైతన్యం కలిగించడంతో పాటు తడి, పొడి చెత్తను వేరు చేసి అందించడం, ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై సానిటరీ ఇన్స్పెక్టర్‌ల పర్యవేక్షణలో ప్రజలు సులభంగా అర్థం చేసుకునే రీతిలో కళాజాతలు నిర్వహించారు.కార్యక్రమంలో కళాకారుల సంఘ నాయకులు పోలేపాక రమేష్, సభ్యులు బరుపట్ల రవి, ఆకులపల్లి చిరంజీవి, తాటికాయల కృష్ణంరాజు, ఎలమకంటి రాజు, చాగంటి రాజేందర్, జవాన్లు రాజు, విష్ణు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతి ఒక్కరూ ఇండ్లపై జాతీయ జెండాను ఎగురేసి దేశభక్తిని చాటుకోవాలని ఎన్‌సీసీ అధికారి నిమ్మ మనుజేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పాత మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రమణారావు మాట్లాడుతూ దేశభక్తిని పెంపొందించడమే హర్‌ఘర్ తిరంగా యోజన లక్ష్యమన్నారు. వందల ఏండ్ల బ్రిటీష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల, అమరవీరుల బలిదానాల ఫలితంగా దేశంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగుతున్నారని అన్నారు. నాటి బ్రిటీష్‌ల హయాంలో మువ్వన్నెల జెండా చేతబడితే కారాగాల్లో వేసి చిత్రహింసలకు గురి చేసే వారని, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావవే కారణమైందని అన్నారు. యాత్ర సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు జండా ప్రాముఖ్యతను, స్వతంత్ర సమరయోధుల బలిదానాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



నేడు గౌడ ఐక్యవేదిక సమావేశం

నవతెలంగాణ-ములుగు

నేడు (బుధవారం) ఉదయం 11 గంటలకు రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో గౌడ జేఏసీ గౌడ్ ఐక్యవేదిక సమావేశం నిర్వహిస్తున్నామని గౌడ జేఏసీ జిల్లా చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మంగళవారం తెలిపారు. ఈనెల 18వ తేదీన సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం కోసం ఈనెల 14వ తేదీన రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సమావేశం నిర్వహిస్తున్నామని, గౌడ ఆత్మ బంధువులు గౌడ ఉద్యోగస్తులు, విద్యార్థులు, మేధావులు, గౌడ యువజన సంఘాలు రాజకీయాల కతీతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. 14న కాటమయ్య కిట్ల గురించి కూడా చర్చించడం జరుగుతుందని వారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపన కమిటీ వేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఏజెన్సీలో సొసైటీల పునరుద్ధరించుట గురించి చర్చించుట జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ భవన్ ఏర్పాటు చేయుట ఎక్స్టెన్షన్ పెంచుట గురించి తదితర డిమాండ్స్ చర్చించడం జరుగుతుందని ముంజల బిక్షపతి గౌడ్ తెలిపారు.

భూకబ్జాదారుడిపై క్రిమినల్ కేసుపెట్టాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

అమీనాబాద్ శివారులోని పనికర గుట్ట దగ్గర గుడిసెలను తొలగించిన చల్లా నవీన్‌రెడ్డిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ డిమాండ్ చేవారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని దొంగ పట్టాలు చేయించుకొని, ఆ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తూ అక్కడ నివాసం ఉంటున్న గుడిసెవాసులపై దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురిచేసి మహిళలు, దళితులపై అసభ్యకర పదజాలంతో దూషిస్తూ దౌర్జన్యం చేసిన చల్లా నవీన్‌రెడ్డిపై, అతని అనుచరులపై చెన్నారావుపేట పోలీసుస్టేషన్‌లో జూలై 30న కేసు పెట్టినట్టు తెలిపారు. వెంటనే కబ్జాదారుడిపై కేసు నమోదు చేసి గుడిసెవాసులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, కనుకుల దేవపాల్, దండుగుల అశోక్, నీరటి రజిత, సింగం వెంకటలక్ష్మి, చెలకలపల్లి శ్రీను, మైదం యాకయ్య, ఎండీ ఫయాజ్, నీరటి సుగుణ, మొగపోతుల సావిత్రి, ఎల్లమ్మ, చెక్క సరిత తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే పాఠశాలలో వైద్య శిబిరం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట శివారు వజనేపల్లిలో జ్యోతిబాపూలే పాఠశాలలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ జ్యోతి తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి అందుకు అనుగుణంగా మందులు పంపిణీ చేశారు. జ్వరం, మలేరియా ఉన్నవారిని గుర్తించి వారికి ఆర్డిటి కిట్స్ ద్వారా పరీక్ష చేసి మందులు పంపిణీ చేసినట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ, హెల్త్ సూపర్వైజర్ శిరీష, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, ఆశాలు జ్యోతి భవానీ పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-గీసుగొండ

ద్విచక్ర వాహనాల అంగోతు ఢీకొని ఇద్దరికీ గాయాలైన ఘటన మంగళవారం కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఆర్చీ ఎదుట నర్సంపేట - వరంగల్ ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. అంగోతు దస్రు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వరంగల్ వైపు వెళ్తుండగా మరో ద్విచక్ర వాహనం ఎదురు ఎదురుగా వచ్చి ఢీకొన్నది. ఈ సంఘటనలో దస్రు తలపై తీవ్ర గాయాలయ్యాయి. రక్తం మడుగులో కొట్టుమిట్టాడుతున్నాడు. కొద్దిసేపట్లోనే కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని అంబులెన్స్ లో వరంగల్ కు తరలించారు.

ఎన్‌వైకె జిల్లా సలహా మండలి సభ్యుడిగా శ్రావణ్‌చారి

నవతెలంగాణ-పర్వతగిరి

ఎన్‌వైకెజిల్లా సలహా మండలి సభ్యుడిగా మండలంలోని చింతనెక్కొండకు చెందిన తౌడోజు శ్రావణ్‌చారి మంగళవారం నియమితులయ్యారు. తనకు ఈ అవకాశం కల్పించిన కేంద్ర యువజన వ్యవహారాల,క్రీడల శాఖ మంత్రి అనురాగ్‌సింగ్‌ఠాగూర్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఛైర్మెన్‌గా ఉండే ఈ జిల్లా సలహా మండలి కమిటీలో తనకు అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు.

గుత్తికోయలకు బట్టలు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని కర్లపల్లి గ్రామపంచాయతీ శివారు బూడిద గడ్డ అడవి ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గుత్తి కోయలకు మంగళవారం బల్గూరి మాదిగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగ దండోరా జాతీయ నాయకులు అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి ములుగు జిల్లా చైర్మన్ నెమలి నరసయ్య హాజరై గుట్ట కోయలకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. గత మూడేండ్ల క్రితం కరోనాతో మరణించిన బలుగూరి రమక్క జ్ఞాపకార్థం బలుగూరి మాదిగ ఫౌండేషన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో ఈ బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. బల్గురి మాదిగ ఫౌండేషన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో కీ శే.బలుగూరి రమక్క జ్ఞాపకార్థం చేపడుతున్న కార్యక్రమాలలో మొదటి సంవత్సరం కొండపర్తి లోని ఆదివాసీలకు దుప్పట్ల పంపిణీ, రెండవ సంవత్సరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పిల్లలకు పుస్తకములు పంపిణీ మూడవ సంవత్సరం బూడిదగడ్డ ఆదివాసి గుట్ట కోయలకు బట్టల పంపిణీ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బలుగూరి మాదిగ ఫౌండేషన్ ములుగు జిల్లా చైర్మన్ బలుగూరి భద్రయ్యమాదిగ, జిల్లా కార్యదర్శి బలుగూరి ఉపేందర్ , మాదిగ దండోరా జిల్లా నాయకులు జన్ను సుధాకర్, కో చైర్మన్ లావుడియా రవినాయక్ మాదిగ దండోరా ములుగు మండల నాయకులు పసుల కృష్ణ, బూడిద గడ్డ గ్రామ వ్యవస్థాపకులు కుర్సం భద్రయ్య, మడివి దేవా,తో పాటు గ్రామంలో మహిళలు, గర్భిణి స్త్రీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా సువాస్

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా తాడ్వాయి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బాడిశ సువాస్‌ను మంగళవారం ఎన్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జనగాం నరేష్ , ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోగు సుధాకర్ శాల్వాలు కప్పి బాధ్యతలు అప్పగించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా పని చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన ఎన్ఎస్ఎఫ్ ములుగు జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బాడిశ సువాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా విద్యార్థి విభాగానికి అధ్యక్ష పదవి అప్పగించినందుకు, నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జనగాం నరేష్, నాయకులు గోగు సుధాకర్, దుర్గం ప్రేమ్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థి లోకానికి తమ వంతుగా సేవ చేస్తానని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతగాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జనగాం నరేష్, సంఘం నాయకులు కోగు సుధాకర్ దుర్గం ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ.గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మంగళవారం పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులన్నింటినీ వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు తాము దాచుకున్న జీపీఎఫ్ నిధులను టీఎస్‌జీఎల్ఐ చెల్లింపులను, మెడికల్ బిల్లులను,పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలన్నారు.మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు కుకింగ్ చార్జీలు విడుదల చేసి, సీసీహెచ్ చార్జీలను రూ.3వేలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి మహంకాళి రామస్వామి, బి.శ్రీధర్, ఎల్లరాజు, జి.కిషన్ తదితరులు పాల్గొన్నారు

ఎస్సైని కలిసిన నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి ఎస్సైగా భాద్యతలు చేపట్టిన భోగం ప్రవీణ్‌ను మంగళవారం అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు, దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్, గోరు గుట్ట తండా మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్ననాయక్, మైనార్టీ నాయకులు ఎస్కే అక్బర్‌పాషా, ఎస్కే సర్దార్, వేమునూరి సదానందం, నాల్లం అశోక్, నాల్లం యాకాంబరం, గుగులోతు రవీందర్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

సూరిపల్లి పాఠశాలకు బెంచీల బహుకరణ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని సూరిపల్లి జెడ్పీఉన్నత పాఠశాలకు విద్యార్థుల కోసం ఐదు బెంచీలను దాత బోగెల్లి బాబురావు- ప్రమీల దంపతులు అందించారు. పాఠశాలలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు కుమా ర స్వామి మిత్రుడు బాబురావు తన కూతురు శ్రీజారావు పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు రూ.25వేల విలువైన బెంచీలను బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ తెలిపారు. పాఠశాలకు బెంచీలు బహుకరించిన దాతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్‌రావు, శ్రీనివాస్,జోగయ్య, ప్రభాకర్, జ్యోతి, నజియా సుల్తానా, సుజాత, పండరీబాయి పాల్గొన్నారు.

రెపరెపలాడిన జాతీయ త్రివర్ణ పతాకం

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమాన్ని బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల, శ్రీ మహాత్మ హైస్కూల్ విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. తదుపరి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మంచాల సుమన్ యాదవ్, నాయకులు పెండ్యాల గణేష్, జక్కుల సందీప్, రాసాల రాకేష్, ఉడుత నాగరాజు, రాకేష్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్

నవతెలంగాణ-తాడ్వాయి

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తాడ్వాయి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ (పిఎసిఎస్) పులి సంపత్‌గౌడ్ అన్నారు. మంగళవారం పిఎసిఎస్ కార్యాలయంలో రైతులతో మాట్లాడారు. మండలంలోని రైతులకు సరిపడా ఎరువులు యూరియా, 20:20లు అందు బాటులో ఉన్నాయన్నారు. నాణ్యమైన ఎరువులు సరసమైన ధరలకు



అందియ్యడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాయిదాల పద్ధతి కాకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేపట్టి రైతు రుణం తీర్చుకున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
బుధవారం ఆగస్టు 14, 2024 www.navatelangana.com

శ్రావణి ఆటోమొబైల్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- దంతాలపల్లి



దంతాలపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రావణి ఆటోమొబైల్ షాప్ ను ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంకషితో ఏర్పాటు చేసుకున్న ఆటోమొబైల్ షాపు నుంచి సురేష్ అభివద్ధి చెందాలని కోరారు. ఆటోమొబైల్ యజమాని ఆవుల సురేష్ యాదవ్ దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, సాధు లింగారెడ్డి శ్రీనివాసరెడ్డి,కొమ్మినేని సతీష్,దర్శనాల రవీందర్,మధుకర్ రెడ్డి,గిర్వాణి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ యోగికి నివాళులర్పించిన జర్నలిస్ట్ సంఘం



నవతెలంగాణ- దంతాలపల్లి

ఇటీవల వరంగల్ లో ఆత్మహత్య చేసుకున్న జర్నలిస్ట్ చిత్ర పటానికి దంతాలపల్లి మండల కేంద్రంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు జర్నలిస్టులు..అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిల్ల నిరంజన్ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న యోగి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు గడ్డు పరిస్థితిని ఎదుర్కుంటున్నారని ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చిత్త శుద్ధి తో పని చేయాలని తెలిపారు. జర్నలిస్టు ల కనీస అవసరాలైన ఇంటి స్థలాలు,ఆరోగ్య కార్డుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులు ఆత్మ స్థైర్యం కోల్పోకుండా ఒత్తిడిని ఎదుర్కొనే అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిల్ల నిరంజన్,కార్యదర్శి ఎర్రబోయిన మురళి యాదవ్, ఉడుగుల అవిలయ్య, కారుపోతుల రాములు, పంతం విజయేందర్, పెరుమండ్ల విజయ్, గూగులోతు జుంకీలాల్, ఫడిదం నరేందర్, మిడతపల్లి సురేందర్, భూతం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వివక్షత వల్లే జర్నలిస్ట్ యోగి ఆత్మహత్య

టీడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్

నవతెలంగాణ-గూడూరు



వరంగల్ నగరంలో తొలివెలుగు జర్నలిస్టు యోగి రెడ్డి ఆత్మహత్య కు ప్రభుత్వ వివక్ష వల్లే జరిగిందని టీడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో యోగి రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మన్‌నాయక్ మాట్లాడుతూ జర్నలిస్ట్ యోగి రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ నిరసనలో ఆయన మాట్లాడుతూ సమాజానికి నాలుగో స్తంభంగా పేరొందున మీడియా రంగంలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి ఆర్థిక స్థితిగతులను కనీసం కూడా గుర్తిస్తలేరని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రభుత్వంలో పని చేస్తున్న ప్రజాప్రతినిధులు తమ స్వార్థ ప్రయోజనాల కోసమే మీడియాను వాడుకుంటున్నారే తప్ప జర్నలిస్టుల స్థితికి గతులను గుర్తించడం లేదన్నారు . రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును చూస్తే జర్నలిస్టుల ఆర్థిక స్తోమత లేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఇకనైనా ప్రజా ప్రతినిధులు కావచ్చు ప్రభుత్వ అధికారులు కావచ్చు జర్నలిస్టులను ఆదుకోవాలని ప్రభుత్వ దష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపుని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక జర్నలిస్టు ఆత్మహత్య చేసుకుంటే తను కిరాయి ఉన్న ఇంటిలో తన శవం రావద్దంటూ ఆ ఇంటి యజమాని రానివ్వకపోవడం బాధాకరమైన విషయమని తోటి జర్నలిస్టులు ఏకమై ప్రెస్ క్లబ్ సహాయముతో దాన సంస్కారాలు చేసే దీన దుస్థితి జర్నలిస్టులకు వచ్చిందన్నారు ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న యువ జర్నలిస్టు యోగి రెడ్డి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగంతో పాటు పది లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఏ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య నరసింహ నాయక్, ప్రచార కార్యదర్శి బోడరాజు,ఐజేయు మండల ప్రధాన కార్యదర్శి భూక్య మంగీలాల్, టిడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు భానోత్ నరసింహన్, ఈసం సురేష్, రేహమన్,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పాలకేంద్రాల పటిష్టతే లక్ష్యం



విజయ డెయిరీ వరంగల్ డీడీ శ్రావణ్ కుమార్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తొర్రూర్ వరంగల్ జిల్లాలో విస్తృతంగా పాలసేకరణ కేంద్రాల లో అవినీతిని అరికట్టి పాలకేంద్రాల పటిష్టత లక్ష్యమని విజయ డెయిరీ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రావణ్ కుమార్ తెలిపారు.మండల శివారు వెలికట్ట గ్రామ పరిధిలోని పాలశీతలీకరణ కేంద్రాన్ని మంగళవారం విజయ డెయిరీ డీడీ సందర్శించారు.పాల కేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన పాడి రైతుల సమావేశంలో పాల ఉత్పత్తి పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పాలశీతలీకరణ కేంద్రం భూములు అన్యాక్రాంతం,ఆక్రమణలకు గురవుతున్నాయని,స్థలాల రక్షణకై చుట్టూ ప్రహరీ నిర్మించాలని చైర్మన్ సమ్మయ్య డీడీని కోరారు. అనంతరం పాలకేంద్రం భూములను డీడీ పరిశీలించారు. పలువురు పాలకేంద్రం భూమిలో రాళ్లు నాటడంపై చైర్మన్,సిబ్బందితో మాట్లాడారు.ఉన్నతాధికారులతో మాట్లాడి పాలకేంద్రం భూమిలో ప్రహరీ ఏర్పాటుకు కషి చేస్తామని డీడీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపాల ఉత్పత్తిలో దేశం ప్రథమ స్థానంలో ఉందన్నారు. పాడి రైతులను ప్రోత్సహించేందుకు విజయ డెయిరీలో పాలు విక్రయించే వారికి లీటరుకు నాలుగు రూపాయల ఇన్‌సెంటివ్ పెంచామని తెలిపారు. మిల్క్ పార్లర్ల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్నామని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొర్రూరు, పెద్దవంగర, దంతాలపల్లి, రాయపర్తి, పాలకుర్తి,తో పాటు మేజర్ గ్రామపంచాయతీ తదితర ప్రాంతాల్లో మిల్క్ పార్లర్ చేయాలనుకునే వారు సమీపంలోని ఉన్న పాలశీతలీకరణ కేంద్రాలను సంప్రదించాలన్నారు.పాల సేకరణలో తొర్రూరును ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు.ప్రతీ రైతు రెండు గేదెలు పెంచుకుంటే ఉపయోగకరంగా, ఆర్థికంగా లబ్ధిపొందవచ్చని అన్నారు. గ్రామ స్థాయి నుంచి పాల సేకరణకు పాలమిత్రలు కషి చేయాలన్నారు.విజయ డెయిరీలో దళారుల పాత్ర ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. ప్రతి సంఘంతో సమాచార మార్పిడి చేసుకుంటూ ఉత్పత్తిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఉన్న పాల సేకరణను 100 శాతం పెంచేందుకు ప్రణాళికలు రచించి అమలు చేయడానికి కషి చేస్తున్నామన్నారు. ప్రైవేటు డెయిరీలకు దీటుగా విజయ డెయిరీ ని అభివద్ధి చేసేందుకు కషి చేస్తున్నామని తెలిపారు. పాలు పోసిన రైతులకు 15 రోజులకోమారు పేమెంట్ ఇప్పించాలని, మిల్క్ టెస్టింగ్ అనలైజర్లు ఇవ్వాలని, పాలకేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మించాలని, దాణా బస్తాలు, మినరల్ మిక్చర్ అందించాలని, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులకు హెల్త్ క్యాంపు నిర్వహించాలని డిడిని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, మేనేజర్ హనుమంతు, ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సభ్యుడు శ్రీను, సిబ్బంది వెంకటనారాయణ,రమేష్, అశోక్, చంద్రమౌళి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ముత్యాలమ్మ గుడికి రోడ్ ఏర్పాటు..!

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో బుధవారం ముత్యాలమ్మ పండగ సందర్భంగా ఎన్నో సంవత్సరాల నుండి గుడికి దారి లేక మహిళలు ఇబ్బందులు పడ్డ పరిస్థితులు ఉన్నాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ గుడికి రోడ్డు ఏర్పాట్లు చేశారు. 62 ట్రాక్టర్ల మట్టి పోసి డోజర్ తో దారి ఏర్పాట్లు చేసినందుకు గ్రామస్తులు వారికి అభినందనలు తెలిపారు. ఈ పనులను మాజీ సర్పంచ్ వంటి కొమ్ము దేవేందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కారోబర్ అలవాల యాదగిరి, పర్యవేక్షించారు. కాగా ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జనక వీరయ్య, గ్రామస్తులు జినక ఉపేందర్, ఉదయ్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు జినక ఉపేందర్, సభ్యులు ఉపేందర్, జినక బాబు, తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసిన ముగ్గురు ఉద్యోగులు సాధారణ బదిలీలల్లో భాగంగా మంగళవారం బదిలీపై వెళుతున్నా డిప్యూటీ తాహసిల్దార్ రాజు, సీనియర్ అసిస్టెంట్ భూక్యా నందా నాయక్, మండల సర్వేర్ విజయ్ భాస్కర్ లకు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ డీ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. అంతేగాక వారిని శాలువతో సత్కరించి పూలదండలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుచిత్ర, మండల సర్వేర్ వెంకటరత్నం, సిబ్బంది శరత్, నరేష్, గుర్రాల రాములు, అనిల్, వీఆర్ఏ లు తదితరులు ఉన్నారు.





వాగ్దేవి'లో వైభవంగా బోనాల సంబరాలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

స్థానిక మండల కేంద్రంలోని వాగ్దేవి కాన్సెప్ట్ పాఠశాలలో బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. చిన్నారులు అమ్మవారి, పోతరాజుల వేషాలతో నత్యాలు చేస్తూ బోనాలతో ఊరేగింపుగా వెళ్లి, అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిన్నాలకట్టయ్య మాట్లాడుతూ ఆషాడ మాసంలో జరిగే బోనాల ఉత్సవాలు పూర్వకాలంలో వర్షాకాలం ఆరంభంలో వచ్చే కలరా, అతిసారం తదితర వ్యాధులు ప్రబలకుండా వేపాకు, పసుపు కుంకుమలతో అమ్మ వారిని పూజించే సాంప్రదాయం ఉందని తెలిపారు. పండుగ ద్వారా ప్రజలందరూ ఆయురారోగ్యాలను కలిసి ఉండాలని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ముక్కుకునేవారని చెప్పారు. ఇలాంటి పండుగలు పాఠశాలలో జరుపుకోవడంతో విద్యార్థులకు మన సంస్కతి, సాంప్రదాయాలను తెలియజేసే వాళ్ళం అవుతామని, వారసత్వం అందించిన వారు అవుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శిరీష, సైనజ్, అప్సర, నవ్య మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ- దంతాలపల్లి



మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మెడికేర్ మల్టీ స్పెషాలిటీ తొర్రూరు వారి సౌజన్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామంలోని 198 మంది రోగులకు సీజనల్ వ్యాధుల, షుగర్ వ్యాధుల పరీక్షలు నిర్వహించి,ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ను పాటించి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్(ఎండి), కిరణ్, కవిత, సందీప్, జన వికాస సెంటర్ మేనేజర్ కందుకూరి సుకన్య, శోభారాణి, యాగలక్ష్మి, విలేజ్ లీడర్లు యాకాంత, మౌనిక, నిర్మల, యాగలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి..

టీయూడబ్ల్యూజే ఐజేయు మండల కమిటీ

నవతెలంగాణ-గూడూరు

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి వార్తలు సేకరిస్తూ సమాజాన్ని చైతన్యం చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టి యు డబ్ల్యు జేయూఏ గూడూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు గుర్రపు యాకాంబ్రం, భూక్యమంగిలాల్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాల్లో మంగళవారం తొలి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. వరంగల్ లో జర్నలిస్ట్ యోగి ఆత్మ హత్య చేసుకున్న సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ సర్వీసెస్ ఉద్యోగులకు ప్రకటించిన మాదిరిగానే రూ, 50 లక్షల జీవిత బీమా స్కీమ్ ను జర్నలిస్టులకు సైతంవర్తింపచేయాలన్నారు. జర్నలిస్టులందరికీ ప్రభుత్వ వెంటనే ఇంటి స్థలాలు ,డబల్ బెడ్ రూమ్ ఇల్లు, అన్ని కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు ఏవి కూడా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, కోరె పాపయ్యలు మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమంలో జర్నలిస్టులు కీలక భూమిక పోషించారు అన్నారు. జర్నలిస్టులు లేకపోతే తెలంగాణ ఉద్యమం తారస్థాయికి చేరేది కాదన్నారు. గూడూరు ఏజెన్సీ మండలంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమాజంలో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టులకే న్యాయం జరగకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ డబ్బులు జేయు ఐ జేయు మండల ఉపాధ్యక్షులు బోడరాజు, సహాయ కార్యదర్శులు ఈసం సురేష్, ఎండి యాకూబ్ అలీ, దేసు నరేష్, కార్యవర్గ సభ్యులు భూక్య నరసింహ, సదువాల వీరస్వామి, భీమ గాని యాదగిరి, గంధసిరి రవీందర్, పొన్నం రాకేష్ ,ఎల్లంకి వెంకటేష్, పానుగంటి అజయ్, బానోత్ నరసింహ, నవనీత్ కుమార్, మంతాపురపు యాకయ్య, పెరమండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అయోధ్య పురంలో బస్ పాస్ మేళా

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్య పురం గ్రామంలోని వికలాంగులకు ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్సు పాస్ మేళా నిర్వహించారు. ఈ నెలలో గ్రామంలోని పలువురు వికలాంగులకు బస్సు పాసులను అందజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శ కోటేశ్వర్, బస్సు పాస్ ఇంచార్జీ ఎస్ రవీందర్ ,పి కష్ణ, వికలాంగుల జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి, మండల అధ్యక్షుడు గుర్రం ప్రభాకర్ లు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ- తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ పోలీస్ సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్లకు తొర్రుర్ సీఐ జగదీష్ మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అల్లర్లు, గొడవలు, భూ తాగాదలు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ బాబు, దంతాలపల్లి ఎస్.ఐ పిల్లల రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది


జనసేన మండల పార్టీ అధ్యక్షుడు ఉమేష్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఒకటో వార్డుకు చెందిన లింగాల కష్ణమూర్తి జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్నారు. ఈ సంవత్సరం లింగాల కష్ణమూర్తి సభ్యత్వం రెన్యువల్ చేసుకునే సమయంలో పరమపదించడం జరిగింది. పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ ఆదేశాల మేరకు జనసేన తొర్రూరు మండల సంఘ సభ్యులు లింగాల కష్ణమూర్తి కుటుంబానికి మండల పార్టీ అధ్యక్షుడు కొండ్లె ఉమేష్ ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. మండల అధ్యక్షుడు కొండ్లె ఉమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీని నమ్ముకున్న ప్రతి జన సైనికుడికి ఆపద సమయంలో జనసేన పార్టీ అండగా ఉంటుందని,ఇప్పటికీ క్రియాశీలక సభ్యత్వం రెన్యువల్ చేసుకోలేని వారు , నూతన సభ్యత్వాలు చేసుకుంటే ప్రతి జన సైనికుడికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొండ్లె ఉమేష్, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల శంకర్ ప్రసాద్, మండల వైస్ ప్రెసిడెంట్ గట్ల సతీష్, తొర్రూరు పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల మధు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ గాడి పెళ్లి సంతోష్, జనసైనికులు ఓరుగంటి ప్రవీణ్, దేవరకొండ భరత్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు



మండలంలో సీతా నాగారం, మదనాపురం , గుండెంగా గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మంగళవారం పరామ ర్శించారు సీతానగరం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త దీకొండ కృష్ణమూర్తి కుటుంబాన్ని పరమర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మనభూతుల వెంకటేష్ అకాల మరణం చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మదనపురం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల రామచంద్రారెడ్డి ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. గుండెంగ గ్రామంలో గన్య చక్ర తండాకు చెందిన బోడ బాలమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వృద్ధుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, వాంకుడోత్ కొమ్మాల నాయక్, మండల పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 24 వ వార్డు లో గిరిజన గురుకుల పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపల్ ఉప్పలయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ దుస్తులు (టెక్స్ షఉట్) లను మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న పంపిణీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులని ఉద్దేశించి వెంకన్న మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివే లేని స్థితిలో ప్రభుత్వము వారికి చేత నిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి పట్టుదలతో చదువుకొని తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు పేరు తేవాలని అన్నారు ప్రతి ఒక్క విద్యార్థి లక్షసాధనతో చదవాలని పేదవారికి చదివే ఆధామని అంబేద్కర్ అబ్దుల్ కలాం వంటివారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-గార్ల:

యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజం పట్ల భాధ్యతను కలిగి ఉండాలని ఎస్సై జీనత్ కుమార్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ 89 వ ఆవిర్భావ దినోత్సవ వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటి డ్రగ్స్, కొత్త చట్టాల పై కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి అధ్యక్షతన అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయని నేటి తరం విద్యార్థులు డ్రగ్స్ కి మద్య పానానికి దూరంగా ఉండాలని అన్నారు.మాదకద్రవ్యాలకు అలవాటు పడితే యువత జీవితాలే కాకుండా కుటుంబ సభ్యుల జీవితాలు రోడ్డున పడతాయని చెప్పారు. అని అన్నారు.గంజాయి, డ్రగ్స్ ను నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ టెస్టుల కోసం కొత్త కిట్స్ అందుబాటులోకి తెచ్చిందని ఈ కిట్స్‌తో యూరిన్ శాంపిల్స్ లేకుండానే కేవలం నిమిషాల వ్యవధిలో ఓ వ్యక్తి డ్రగ్స్ తీసుకున్నాడా లేదా అనేది నిర్ధారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కట్టె బోయిన శ్రీనివాస్,నాయకులు యం.లోకేష్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరికీ ఫైలేరియా వ్యాధి నివారణ మాత్రలు వేయాలి

నవతెలంగాణ-గార్ల:

ప్రతి ఒక్కరికీ ఫైలేరియా వ్యాధి నివారణకు ప్రభుత్వం అందిస్తున్న మాత్రలు వేసేలా కషి చేయాలని ఎండి ఎ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి సూచించారు.ఫైలేరియా వ్యాధి నివారణకు మండలంలో వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలో మంగళవారం చేపట్టిన మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ మాత్రల ముఖ్య ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూ ప్రభుత్వం సూచించిన వయస్సు ఉన్న ప్రతీ ఒక్కరికీ మాత్రలు పంపిణీ చేసేలా వైద్య అధికారులు, సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, పురుషోత్తం, సక్కుబాయి, గోపిచంద్, ఇస్మాయిల్, ఏ ఎన్ యం లు, అశాలు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని శేరిపురం పంచాయతీ మర్రిగూడెంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జాటోత్ కిషన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కోరం సురేందర్, స్థానిక సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ లు మంగళవారం మతుడి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం మతుడి కుటుంబానికి 5 వేల నగదు, క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రైతులు ఎరువులను మోతాదుకు మించి వాడరాదు

నవతెలంగాణ-గార్ల:

రైతులు తమ పంట పొలాలలో ఎరువుల ను మోతాదు కు మించి వాడ వద్దని,పంట సరైన దశలో మితంగా మాత్రమే వినియోగించాలని వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు. మండలం లోని ముల్కనూరు గ్రామంలో మంగళవారం మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సమగ్ర పోషక ఎరువుల ను వాడి రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని చెప్పారు.మొక్క జొన్న, మిర్చి, వరి పంటలలో ఆఖరి దుక్కిలలో జింక్ సల్ఫేట్ ను తప్పనిసరిగా వాడాలని,జింక్ లోపం ఉండటం వలన మొక్క ఇతర పోషకాలను తీసుకోలేదని చెప్పారు.భూములలో భాస్వరం నిల్వ లు అధికంగా ఉండి భూమిలో కరగలేని స్థితిలో ఉన్నాయని రైతు లు కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి పాస్ఫో బ్యాక్టీరియాను ఒక ఎకరానికి ఒక లీటర్ ఇసుక లో కలిపి వాడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎఇవో రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా బోనాల సంబరాలు

నవతెలంగాణ-గార్ల:

స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులు మంగళవారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కు చెందిన విద్యార్థినులు కాలి మాత, రేణుకా ఎల్లమ్మదుర్గమ్మ, మీనాక్షి తదితర అమ్మవార్ల వేషధారణ లతో, విద్యార్థులు పోతురాజుల వేషధారణ లతో వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయా వేషధారణలతో సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బోనాలతో ప్రదర్శన గా వెళ్ళి స్థానిక దేవాలయం లో మొక్కులు తీర్చుకున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రూప అన్నారు మంగళవారం మండలంలోని గుంటూరు కానాపురం గ్రామంలో ఉచిత సీజనల్ శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ రూప మాట్లాడుతూ ప్రభుత్వంఅందించే వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి జ్వరంతో బాధపడుతున్నట్లయితే వెంటనే డాక్టర్ను సంప్రదించి జ్వర పరీక్షలు నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా పలు వ్యాధులపై అనగా నీరు నీటి కాలుష్యం వల్ల అతిసారము విరేచనాలు టైపాడు డయేరియా మరియు దోమలు ద్వారా వచ్చి వ్యాధులు అనగా చికెన్ గున్యా మలేరియా డెంగ్యూ ఎల్లో ఫీవర్ ఫైలేరియాసిస్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించడంతోపాటు నివారణ మార్గాలను తెలియపరిచినారు ఈ సీజనల్ లో కాచ్చి చల్లార్చిన నీరు తాగాలని పరిసరాలను పరిశుభ్రత పాటించాలని పరిసరాల చుట్టూ ఇంట్లో పరిశుభ్ర వాతావరణ ఉండే విధంగా చూసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించాలని తెలియపరిచారు ఈ హెల్త్ క్యాంపుకు హాజరైన ప్రతి ఒక్కరికి బిపి షుగర్ పరీక్షలను చేసి మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామాంజలి దేవి , సునీత, ఆశా లు ఈ కష్ణవేణి వి స్వరూప బి స్వరూప ఏ రాజేశ్వరి మరియు కారోబారి జి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణను చట్టబద్ధత చేయాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలకు చేసుకునే విధంగా ఇచ్చే తీర్పును అమలుపరచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము అని రాష్ట్ర ఎంపీఎస్ ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య మాదిగ విజయోత్సవ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఐలయ్య తాటికాయల సురేందర్ మాదిగ బుచ్చయ్య మాదిగ బిక్షపతి మాదిగ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాదిగ జాతి ఏబిసిడి వర్గీకరణ కోసం ఎన్నో ఉద్యమాల ఫలితంగా వచ్చినటువంటి ఏబిసిడి వర్గీకరణను చట్టబద్ధత చేసుకోవడం కొరకు జాతి ముద్దుబిడ్డ బహుజనుల ఉద్యమకారుడు మందకష్ణ మాదిగ ఏబీసీడీ వర్గీకరణ సాధించుకొని హైదరాబాద్ వస్తున్న సందర్భంగా జరుగుతున్నటువంటి విజయోత్సవ ర్యాలీ మహాసభ నిర్వహించుకోవడం జరుగుతుంది దీన్ని సమాజంలో వర్గాలన్నీ బలపరిచి మద్దతు తెలిపాలని కోరారు.

తొర్రూర్ ఎస్సైగా ఉపేందర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తొర్రూర్ నూతన ఎస్సైగా జి ఉపేందర్ బాధ్యతలు స్వీకరించారు గతంలో బయ్యారం పెద్దవంగర తదితర మండలాల్లో పని చేసిన ఉపేందర్ నూతనంగా తొర్రూర్ ఎస్సైగా పదవి బాధ్యతలు మంగళవారం స్వీకరించారు గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన కూచిపూడి జగదీష్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో పెద్ద వంగర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న జి ఉపేందర్ ను ఇక్కడ నియమించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూర్ మండలంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు కషి చేస్తానని తెలిపారు.

విష జ్వరంతో బాలుడు మృతి

నవతెలంగాణ- ఇనుగుర్తి

విష జ్వరంతో ఓ చిన్నారి మతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. పెనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఇసంపల్లి సతీష్, మౌనిక దంపతుల కుమారుడు గణేష్ (4) జ్వరంతో మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. గత కొద్ది రోజులుగా గణేష్ జ్వరం విష జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో తల్లిదండ్రులు హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ లో చేర్పించారు. జ్వరం తీవ్రంగా పెరగడంతో వైద్యుడి సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లామన్నారు. దాంతో నిరుపేదలైన కుటుంబ సభ్యులు అక్కడ ఇక్కడ పోగు చేసుకున్న డబ్బులను జమ చేసి తీరా తీసుకపోదాం అనుకున్న సమయంలో తమ బిడ్డ ప్రాణాలను కోల్పోయాడు అని ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

ప్రతీ గ్రామానికి వీఆర్‌ఓ, వీఆర్‌ఏ ఉండాలి

ట్రెంగ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి



నవతెలంగాణ-సుబేదారి

ప్రతి గ్రామానికి వీఆర్‌ఓ, వీఆర్‌ఏ ఉండాలని ట్రెంగ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అధికారి ఉండేలా ప్రతిపాదనలు పంపించాలని కమిటీకి సూచించిన నేపథ్యంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అధికారితో పాటు ఒక రెవెన్యూ అసిస్టెంట్ కూడా ఉండేవిధంగా చూడాలని కోరారు. గ్రామ రెవెన్యూ అధికారులుగా పని చేసి 2020సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అన్ని ప్రభుత్వ శాఖలకు పంపించారని, వారిని మళ్లీ రెవెన్యూ శాఖకు తీసుకొని గ్రామంలో రెవెన్యూ అధికారులుగా నియమించాలని రవి కోరారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక సహాయకులు కూడా నియమిస్తే రెవెన్యూశాఖ మళ్లి బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టల విజయ్ బాబు, గౌరవాధ్యక్షులు మాచుపెల్లి శేఖర్, కోశాధికారి మహ్మద్ సలీంపాష, ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్‌రావు, తాల్లూరి కష్ణప్రసాద్, భూక్య నరసింహ, ప్రచార కార్యదర్శులు మహ్మద్‌గౌస్, పెండ్లి రంజిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గం, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య, కార్యదర్శి మేకల రమేష్ ,కోశాధికారి పులుశారి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రాయపర్తి పీహెచ్‌సీలో మంగళవారం స్థానిక మెడికల్ ఆఫీసర్ స్వాతి ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30ఏండ్లు పై బడిన 130మంది హాజరై ఉచిత వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఓరల్, సర్వికల్ క్యాన్సర్ ప్రాథమిక దశలో వున్నవారిని గుర్తించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు డాక్టర్ స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు అనూహ్య, అపర్ణ, మాధవి, వంశీ జ్యోతి అలాగే పి హెచ్ ఎన్ ఎలిజబెత్ సూపర్వైజర్ లు ఇమ్మడి బాబు, అరుమాకుమారి, ప్రశాంతి విజయమేరి, స్టాఫ్ నర్స్, హెల్త్ అసిస్టెంట్ లు ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 93మందిలో 62 మంది మహిళలకు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా, 9 మందికి రొమ్ము గర్భకోశ క్యాన్సర్ అనుమానితులుగా గుర్తించిపై ఆసుపత్రులకు రిఫర్ చేశారు. 31మంది పురుషులకు నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించగా ఐదుగురిని అనుమానితులుగా గుర్తించి పైఆసుపత్రులకు రిఫర్ చేసినట్లు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ తెలిపారు. ఈ శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేసిన పీఈటీ కరిత తల్లి సంధి రాణిసంయుక్త అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. ఆమె జ్ఞాపకార్థం పిఈటి కరిత మంగళవారం క్రీడాకారులకు టీ షర్ట్స్, షాట్స్ బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు కరితను అభినందించారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని హెచ్ఎం శ్రీలత అన్నారు. శాయంపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పిఈటిగా పని చేసిన కరిత ఇటీవల జరిగిన బదిలీల్లో పరకాల బాలుర పాఠశాలకు బదిలీపై వెళ్లడంతో మంగళవారం కరితను హెచ్ఎం శ్రీలత, తోటి ఉపాధ్యాయులు పూలమాల, శాలువా, మెమొంటోతో సత్కరించారు.

జర్నలిస్ట్‌కు సీఐ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ రంగు శ్రీధర్ తల్లి చెన్నమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. మంగళవారం శాయంపేట సర్కిల్ సిఐ పి. రంజిత్ రావు, ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆంధ్రప్రభ బ్రాంచ్ మేనేజర్ జగపతి, జిల్లా స్టాఫర్ మెండు రవీందర్, నెట్‌వర్క్ ఇంచార్జ్ శ్రీనివాస్ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఎస్ఎస్ కాన్సెప్ట్ విద్యార్థికి ద్వితీయ స్థానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హైదరాబాద్‌లోని గోపీచంద్ అకాడమీలో ఆగస్టు 08 నుండి 11వరకు జరిగిన యోనెక్స్ బ్యాడ్మింటన్ పదో తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్-యు13 బాలుర విభాగంలో ఎస్ఎస్ కాన్సెప్ట్ హై స్కూల్ హనంకొండలో 7 వ తరగతి చదువుతున్న బ్యాడ్మింటన్ ప్లేయర్ సామల శ్రీచేతన్ శౌర్య సింగిల్స్ డబుల్స్‌లో ద్వితీయ స్థానం రన్నర్ అప్ సాధించాడు. ఈ క్రీడాకారునికి ఎస్ఎస్‌కాన్సెప్ట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ జి.రమేష్ పదివేల రూపాయలు ప్రోత్సాహకంగా ఇచ్చి అభినందించారు. క్రీడాకారుడు బాడ్మింటన్ కోచ్ మాడిశెట్టి శ్రీధర్ వద్ద శిక్షణ పొందుతున్నాడు.

మచ్చర్లయ్యగుట్టపై ఆలయాన్ని అభివృద్ధి చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మచ్చర్లయ్య గుట్టపై వెలసిన శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయం వద్ద అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని బీజేపీ మాజీ మండల అధ్యక్షులు గిద్దెమారి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మోరే రంజిత్, ఎలగందుల ఉపేందర్, తట్ల రాజశేఖర్, ఉప్పు రాజు, పోలపల్లి అరవింద్, చందు పాల్గొన్నారు.

ఒకే ప్రాంగణంలో రెండు గురుకుల పాఠశాలల నిర్వహణ

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల ప్రాంగణంలో మంగపేట గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు కూడా ఇదే ప్రాంగణంలో వసతి కలపించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని బి ఎస్ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ అన్నారు. ఎంజెపి గురుకుల పాఠశాలను మంగళవారం బీఎస్‌యు, ఏబీఎస్‌ఎఫ్ నాయకులు సందర్శించి పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. భోజనశాల వెనకాల మిగిలిపోయిన



అన్నం, చెడిపోయిన కూరగాయల వ్యర్థాలు వేయడం వల్ల దుర్వాసన వస్తుందని, దీంతో విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశం ఉందని అధ్యాపకుల దష్టికి తీసుకెళ్లారు. తాగునీరు ఫిల్టర్ కావడం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు గమనించారు. మిగిలిపోయిన వ్యర్థాలను పాఠశాలకు దూరంగా వేయాలని ప్రిన్సిపాల్ కు విన్నవించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ శాయంపేట, మంగపేట పాఠశాలల విద్యార్థులు ఒకే పాఠశాలలో చదువుకోవడంతో డార్మెంటరీ, తరగతి గదులు సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వెంటనే ఆర్సీఓ స్పందించి మంగపేట ఎంజేబీపి పాఠశాల విద్యార్థులను మరొక చోటికి తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్, నాయకులు వంశీ, సూర్య, మనోజ్, రింకు పాల్గొన్నారు.

కాజీపేట ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించిన సీపీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం కాజీపేట ఏసీపీ కార్యాలయమును సందర్శించారు.ఈ సందర్భంగా కాజీపేట డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమావేశమై కాజీపేట డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలతో పాటు, పెండింగ్ కేసులపై పోలీస్ కమిషనర్ అధికారులతో ముచ్చటించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ తిరుమల్‌తో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐ పాల్గొన్నారు.

ఇద్దరికి సమాజసేవ శిక్ష విధించిన కోర్టు

నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తులు కాజీపేట్ ట్రాఫిక్ పోలీసులకు చిక్కడంతో రెండు రోజులు సమాజసేవ చేయాల్సిందిగా కోర్టు తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే.. మడికొండ ప్రాంతానికి చెందిన కందుల, నాగరాజు, బొన్కె సురేష్ ఆదివారం మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై తిరుగుతుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వాహనదారులను కాజీపేట్ ట్రాఫిక్ పోలీసులు పరీక్షించగా వాహనదారులు పెద్ద స్థాయిలో మద్యం సేవించినట్లుగా నిర్ధారణ కావడంతో సదరు మద్యం సేవించిన వాహనదారులను మంగళవారం రెండో తరగతి కోర్టు న్యాయమూర్తి ఎదుట పోలీసులు హాజరు పరిచారు. దీంతో వాహనదారులు సేవించిన మద్యం మోతాదును పరిశీలించిన న్యాయమూర్తి మద్యం సేవించి వాహనం నడపడాన్ని నేరంగా పరిగణిస్తూ సదరు వాహనదారుడు రెండు రోజులు సమాజసేవ చేయాలని తీర్పునిచ్చింది. ఈ తీర్పును అనుసరించి వారిని స్థానిక కాజీపేట్ తహసీల్దార్ ఎదుట హాజరు పరిచారు

నాయినికి 'జక్కుల' ఘన స్వాగతం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

విదేశీ పర్యటన ముగించుకుని హన్మకొండకు విచ్చేసిన సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని మంగళవారం హనుమకొండ క్యాంప్ ఆఫీస్‌లో గ్రేటర్ వరంగల్ 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలి, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధిరాజుయాదవ్, బుంధియాల్, కర్ణాకర్ రామ్, భరత్ పాల్గొన్నారు.

నాయినిని కలిసిన టీఎన్జీవోస్

ఆస్ట్రేలియా పర్యటన దిగ్విజయంగా ముగించుకుని నగరానికి విచ్చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కషి చేస్తున్నామని, నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్,సారంగపాణి,లక్ష్మీ ప్రసాద్, జిల్లా నేతలు రాజమౌళి, సురేష్, రామ్ ప్రసాద్,రాజేష్ ఖన్నా రాజేశ్వర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, రమేష్, పవన్ కుమార్, సురేందర్, సదయ్య,దశరథ్, అనూప్, ప్రణయ్, గౌతమ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


'తాళ్ల పద్మావతి' విద్యార్థికి ప్రశంసా పురస్కారం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థికి అయోధ్య రామమందిరంలో ప్రశంసా పురస్కారం లభించింది. తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ స్కూల్, సోమిడి, కాజీపేట విద్యార్థిని ఆశ్రితారెడ్డి అయోధ్యలోని ప్రతిష్ఠాత్మకమైన రామ మందిరం క్యాంపస్‌లో తన శాస్త్రీయ నత్యాన్ని ప్రదర్శించే అపూర్వ అవకాశాన్ని పొందింది. అధికారుల నుండి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా ఛైర్మన్ తాళ్ల మల్లేశం ఆశ్రిత అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు ప్రశంసించారు. ఆమెకు శిక్షణ ఇచ్చిన పాఠశాల నత్య ఉపాధ్యాయురాలు కళాశారదను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ చైతన్య, అఫ్జలున్నీసా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



రాష్ట్రంలోని పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్య మని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. కాజీపేట మండల పరిధిలోని 44,45,46,64డివిజన్ల పరిధిలో అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 45మంది బాధితులకు మంజూరైన 11లక్షల14వేల 500 రూపా యల చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం రైతు వేదికలో ఎమ్మెల్యే అందచేసారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు సు మారు 43 లక్షల 4 వేల 908 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షుడు సారంపెల్లి శ్రీనివాసరెడ్డి, మెట్టుగుట్ట దేవస్థాన ఛైర్మన్ పైడిపాల రఘుచందర్, డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజు, కుర్ర మోహన్, రాజారపు స్వామి, కంటెస్టెంట్ కార్పొరేటర్లు బైరి లింగమూర్తి వస్కుల నాగరాజు, మాజీ కార్పొరేటర్ బొన్కె శ్రీలేఖ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు

నవతెలంగాణ-శాయంపేట

నాటుసారా తయారీ చేసి విక్రయించడానికి సిద్ధంగా ఉన్న కేంద్రాలపై శాయంపేట సర్కిల్ సీఐ రంజిత్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించగా, 25 లీటర్ల నాటుసారా దొరకడంతో స్వాధీనం చేసుకొని, నలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని సూర్యానాయక్ తండా గ్రామంలో పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడులు చేశారు. ఈ దాడులలో అమ్మడానికి సిద్ధంగా ఉన్న లావుడియా రోజా ఇంట్లో 10లీటర్ల నాటుసారా, లావుడియా మానస ఇంట్లో 5లీటర్లు, జరుపుల లచ్చు ఇంట్లో 5లీటర్లు, బానోతు శోభన్ ఇంట్లో 5లీటర్ల నాటుసారా లభ్యం కాగా స్వాధీనం చేసుకొని, నలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. ఈ దాడులలో శాయంపేట, దామెర ఎస్సైలు ప్రమోద్ కుమార్, అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.